పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 31 | శుక్రవారం 1-5-2026 | పేజీలు 12 | వేల 5/-



## ఐ,పిఆర్ కమీషనర్‌తో జేఏసీ భేటి

**హైద్రాబాద్ స్టేట్ బ్యూరో, మీడియా టుడే, ఏప్రిల్ 30:**
తెలంగాణ సమాచార,పౌర సంబంధాల (ఐడపిఆర్) శాఖకు కొత్త ప్రత్యేక కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. ముకుంద రెడ్డి (ఐఏఎస్) ను ఈరోజు ఏప్రిల్ 30,2026,మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జర్నలిస్ట్ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి జేఏసీ కన్వీనర్లు కే. కోటేశ్వరరావు,అనంచిన్ని వెంకటేశ్వరరావు,కో కన్వీనర్లు నర్సింహా చారి, పురుషోత్తం,బాపట్ల కృష్ణమోహన్,ఎష్ట్ర. వెంకటేశ్వర్లు, కిషోర్ తదితరులు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టుల జేఏసీ కన్వీనర్లు కమీషనర్ తో మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డులు అర్హత కలిగిన వారికి తప్పకుండా అందచేయాలని, కేబుల్ టీవీ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ ఇవ్వాలని అన్నారు. కమిషనర్ స్పందిస్తూ జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియ నిరంతరం ఉంటుంది అని, అర్హత కలిగిన జర్నలిస్టులు అందరికి న్యాయం చేస్తాము అన్నారు.



## ఐదు రాష్ట్రాల్లో బీజేపీదే విజయం

**10న హైదరాబాద్‌లో మోదీ బహిరంగ సభ**

**రాష్ట్రంలో పొత్తులుండవు.. ఒంటరి పోరే: ఎంపీ లక్ష్మణ్**



**కరీంనగర్, ఏప్రిల్ 30**
ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ కె.లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై పెరుగుతున్న ప్రజాభిమానానికి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనూ ఎవరితో పొత్తులు ఉండవని, ఒంటరిగానే బీజేపీ పోటీ చేస్తుందని తెలిపారు. కేసీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే లోపాయికారి ఒప్పందం ఉందన్నారు. ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న మోదీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన జాతీయ రహదారులు, రైల్వే అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించనున్నారని తెలిపారు. మోదీ సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించనున్నాయన్నారు.

## ఇక డివిజన్ స్థాయిలో 'ప్రజావాణి'

**హైదరాబాద్, ఏప్రిల్ 30**
ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' విజ్ఞప్తుల కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి విస్తరించింది. డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. దశలవారీగా దీనిని మండల స్థాయికి విస్తరించాలని సూచించింది. రాష్ట్ర, జిల్లా, రెవెన్యూ డివిజన్ స్థాయిల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు గురువారం విడుదల చేశారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో ప్రజాభవన్‌లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో దీనిని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ పర్యవేక్షిస్తుంటారని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. దీనికి రాష్ట్ర నోడల్ అధికారి ఉంటారని, 'ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ యూనిట్ (పీఎంయూ)'ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

# ప్రక్షాళనకు వేళాయె..!

## రెండు వారాల్లో రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ



**హైదరాబాద్, ఏప్రిల్ 30**
రాష్ట్రంలో మంత్రివర్గ ప్రక్షాళనకు రంగం సిద్ధమవుతోంది. ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు పూర్తవుతుండటం, పలువురు మంత్రుల పనితీరుపై అసంతృప్తి, హామీ పొందినవారికి అవకాశం కల్పించడం లక్ష్యంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నట్టు తెలిసింది. ముఖ్యంగా ఇద్దరు మంత్రులకు ఉద్వాసన పలికి, కొత్తవారికి అవకాశం ఇస్తారని.. నిబంధనల మేరకు అవకాశం ఉన్న మరో మంత్రి పదవినీ భర్తీ చేస్తారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. రెండు వారాల్లో ఈ వ్యవహారం ఓ కొలిక్కి రావొచ్చుని, జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి ముగ్గురు కొత్త మంత్రులు కొలువుదీరే అవకాశం ఉందని పేర్కొంటున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో వచ్చే ఫలితాలు, ప్రభుత్వాల ఏర్పాటు అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానం తీరిక లేకుండా ఉన్న నేపథ్యంలో.. ఆ పని పూర్తవగానే తెలంగాణ పై దృష్టిసారించనున్నట్టు పేర్కొంటున్నాయి. చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఇతర కమిటీల నియామకాలపైనా అధిష్ఠానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నాయి. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కేరళ, తమిళనాడులపై కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది. కేరళలో యూడీఎఫ్, తమిళనాడులో డీఎంకే కూటములు విజయం సాధించవచ్చని ఎగ్జిట్‌పోల్స్ పేర్కొన్నాయి. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఆ రాష్ట్రాల వ్యవహారం మే 10 కల్లా పూర్తవుతుందని, ఆ తర్వాత ఎప్పుడైనా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉండవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేరళలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మరో ఇద్దరు సీనియర్లు సీఎం రేసులో ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల్లో కేసీ వేణుగోపాల్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయనను సీఎంగా ఎంపిక చేస్తే.. నూతన సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శిని నియమించాల్సి ఉంటుంది. అదే జరిగితే తెలంగాణలో మంత్రివర్గ ప్రక్షాళన కాస్త ఆలస్యం కావొచ్చని అంటున్నారు.

**కీలక శాఖల్లో మార్పులు ఖాయం!**
మంత్రివర్గ ప్రక్షాళనలో భాగంగా కీలక మంత్రుల శాఖల్లో మార్పులు జరిగే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచీ కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అంశాలకు సంబంధించిన రెండు, మూడు శాఖల మంత్రుల పనితీరు పట్ల అధిష్ఠానం అసంతృప్తిగా ఉందని అంటున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఉండే ఆ శాఖల మంత్రుల పనితీరుపై ఇప్పటికే నివేదికలు తెప్పించుకుని, పరిశీలించిందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో సదరు శాఖలను ఇతరులకు కేటాయించే అవకాశం ఉందని.. దీనితో ఇతర మంత్రుల శాఖల్లోనూ మార్పులు తప్పవని చెబుతున్నారు. పనితీరుతోపాటు సామాజిక, ఇతర సమీకరణాల ఆధారంగా.. ఇద్దరు మంత్రులను తప్పించవచ్చని అంటున్నారు. నిబంధనల ప్రకారం మంత్రివర్గంలో మరొకరికి చోటు కల్పించే చాన్స్ ఉండటంతో.. మొత్తంగా ముగ్గురు కొత్త మంత్రులు కొలువుదీరుతారని చెబుతున్నారు. ఇక మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటుపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. కేబినెట్ బెర్త్‌పై అధిష్ఠానం తనకు హామీ ఉందని రాజగోపాల్‌రెడ్డి పలుమార్లు బహిరంగంగా ప్రకటించారు కూడా. అయితే ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇద్దరు మంత్రులుగా ఉండటం.. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి స్వయానా సోదరుడు కావడం రాజగోపాల్‌రెడ్డికి ప్రతిబంధకంగా మారింది. కోమటిరెడ్డి సోదరుల్లో ఒకరికే అవకాశమని, అది ఎవరన్నదీ రాష్ట్ర నాయకత్వం తేల్చుకోవాలని అధిష్ఠానం స్పష్టం చేసినట్టు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మరోవైపు పెండింగ్‌లో ఉన్న అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మహబూబాబాద్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్‌కు డిప్యూటీ స్పీకర్ అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించినా.. ఎస్టీ బంజారా కోటాలో మంత్రి పదవి కోసం ఆయన ప్రయత్నిస్తున్నారు.

## జూన్ 15లోగా విద్యార్థులకు సామగ్రి

**సేకరణ కోసం కేంద్రీకృత విధానం అమలు**

**అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం**

**మేడే శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి**



**హైదరాబాద్, ఏప్రిల్ 30**
విద్యార్థులకు అందించే నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ సూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్‌లు, ఐడీ కార్డులు, యూనిఫామ్‌లన్నీ నాణ్యమైనవే సేకరించాలని, వీటి నాణ్యతలో రాజీ ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాణ్యతతో పాటు సకాలంలో అంది ంచడం పైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు చెప్పారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు. విద్యాశాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ అభివృద్ధి శాఖ పరిధిలోని విద్యా సంస్థల విద్యార్థులకు అందజేసే సామగ్రి సేకరణకు కేంద్రీకృత విధానం అనుసరించాలని ఆదేశించారు. గురువారం అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. గతంలో విద్యార్థులకు అందజేసే సామాగ్రిని ఏ శాఖకు ఆ శాఖ కొనుగోలు చేయడంతో ఏకరూపత లోపించడంతోపాటు అక్రమాలు చోటుచేసుకునేవని, వాటిని అరికట్టి, జవాబుదారీతనం కోసం కేంద్రీకృత సేకరణ విధానం తీసుకొచ్చామని చెప్పారు. అటువంటి అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. అక్కడి నుంచి గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి కమిటీని నియమించాలని ఆదేశించారు.

## మే చివరికి డబుల్ బెడ్రూం

# ఇళ్ల కేటాయింపు పూర్తి

## వాటిలో నివాసం ఉండకపోతే రద్దు

**ఇందిరమ్మ ఇళ్లకు రూ.5,808 కోట్ల ఖర్చు**

**లబ్ధిదారుల ఎంపిక బాధ్యత కలెక్టర్లదే**

**ప్రభుత్వ భూముల సంరక్షణలో రాజీ లేదు**

**ఉమ్మడి కరీంనగర్, మెదక్ జిల్లాల సమీక్షలో మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ల**




**హైదరాబాద్, ఏప్రిల్ 30**
రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి మే చివరి నాటికి లబ్ధిదారులకు కేటాయించాలని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్షసరెడ్డి అధికారులను ఆదేశించారు. పనుల పూర్తికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే లబ్ధిదారులే పనులు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఉమ్మడి మెదక్, కరీంనగర్ జిల్లాల్లో గృహనిర్మాణ పథకాల అమలుపై హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్‌లో సంబంధిత జిల్లాల మంత్రులు, ప్రజాప్రతినిధులు, అ?ధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలకు గ్రీన్ చానెల్ ద్వారా నిధులు ఇస్తున్నామన్నారు. ఇళ్ల సముదాయాల్లో రూ.400 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో డబుల్ బెడ్రూం ఇళ్లు తీసుకుని వాటిలో నివాసం ఉండని వారికి రద్దు చేసి, వాటిని అర్హులైన వారికి కేటాయిస్తామని పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడితే అధికారులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. పేదవారికి సహా యం చేయాలనే ఉద్దేశంతోనే ప్రతి ఇంటికి 40 టన్నుల ఇసుకను సీఎం రేవంత్‌రెడ్డి ఉచితంగా అందిస్తున్నారని గుర్తుచేశారు. లబ్ధిదారుల ముసుగులో ఇసుక అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీపడబోమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించాల్సిన బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు. రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని కలెక్టర్లకు సూచించారు. కొత్తగా రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో 30 కేవీ రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్తు ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీనిపై కలెక్టర్లు మరింత దృష్టిసారించాలని సూచించారు. మంజూరైన ప్రతి ఇల్లు నిర్మాణం అయ్యేలా చూడాలని కోరారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో కార్యచరణ ప్రణాళికలు తయారు చేసుకుని పరిష్కరించాలని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 13 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యాన్ని అందుకోలేని ఉద్యోగులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.5808 కోట్ల ఖర్చు చేసిందన్నారు. సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, కరీంనగర్ ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పాల్గొన్నారు.

## టీవీకే పార్టీతో చర్చలు.. యోచనలో అన్నాడీఎమ్‌కే

**చైన్నె, ఏప్రిల్ 30 :**
తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ సారథ్యంలో డీఎమ్‌కే మరోసారి అధికారంలోకి వస్తుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. అయితే, ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ కూడా భారీ స్థాయిలో సీట్లు గెలుచుకునే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష అన్నాడీఎమ్‌కే టీవీకే పార్టీతో పోత్తు దిశగా అడుగులు వేయవచ్చన్న కథనాలు వెలువడుతున్నాయి. పార్టీ అధినేత విజయ్‌తో చర్చలు జరిపే అవకాశాన్ని అన్నాడీఎమ్‌కే పరిశీలిస్తున్నట్టు సమాచారం. తమిళనాడులో మొత్తం 234 సీట్లకు గాను ఇటీవల ఒకే విడతలో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో విజయ్ పార్టీకి చెప్పుకోదగ్గ స్థాయిలోనే ప్రజల మద్దతు లభించినట్టు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. విజయ్ పార్టీ ఏకంగా 98 - 120 సీట్లు



గెలుచుకోవచ్చని యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. డీఎమ్‌కే-కాంగ్రెస్‌కు 92-110 సీట్లు రావొచ్చని పేర్కొంది.

## ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**రైతులు అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**



**భువనగిరి రూరల్, ఏప్రిల్ 30**
కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకారం అందిస్తున్నప్పటికీ ధాన్యం కొనుగోలులో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. యాదాద్రి జిల్లా భువనగిరి మండలం హన్మాపురంలో గురువారం ఆయన రైతుమోర్చా నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. 15 రోజులుగా ధాన్యం రాశులతో పడిగాపులు కాస్తున్నామని, పొద్దున ఆరబెట్టడం, రాత్రి కుప్ప చేయడం పనిగా మారిందని, ధాన్యం రవాణాకు 10రోజులుగా లారీలు రావడం లేదని రైతులు పేర్కొనగా.. రాంచందర్‌రావు వెంటనే అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం రాంచందర్‌రావు విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగానే నల్లగొండ జిల్లా కనగల్ మండలం బచ్చన్నగూడెంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు ఆత్మహత్యాయత్నం చేశారన్నారు.

# ఆరు నెలల్లో 100 శస్త్రచికిత్సలు

## స్థానిక గిరిజనులకు వరంగా చర్ల ప్రభుత్వాసుపత్రి - హర్షం వ్యక్తం చేస్తున్న పరిసర ప్రాంతాల ప్రజలు



**చర్ల,ఏప్రిల్ 30(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిసర ప్రాంతాలకు వైద్య సేవల్లో కీలకమైన చర్ల ప్రభుత్వ ఆసుపత్రి గత ఆరు నెలల్లో 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి మరో మైలురాయిని సాధించింది.గతంలో చర్ల ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో ట్యూబెక్టమీ వంటి శస్త్రచికిత్సల కోసం రోగులు 56 కి.మీ దూరంలోని ఏరియా ఆసుపత్రి భద్రాచలం వరకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో రోగులపై ఆర్థిక భారం, శారీరక ఇబ్బందులు అధికంగా ఉండేవి. ప్రస్తుతం సిజేరియన్ వంటి ప్రధాన శస్త్రచికిత్సలతో పాటు అత్యాధునిక టిఫా స్కానింగ్ సేవలు కూడా అందుబాటులోకి రావడం గమనార్హం.ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు సూచన మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక దృష్టి సారించి ఆరు నెలల క్రితం చర్ల ఆసుపత్రిలో నూతన ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలు సమకూర్చారు. అలాగే మాతృ సేవలకు అవసరమైన ప్రసూతి, పిల్లల, మత్తు వైద్య నిపుణులను నియమించారు. దీంతో స్థానికంగా అన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చి గిరిజన ప్రాంతాల ప్రజలకు పెద్ద ఊరట లభించింది.

**జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి:**

జిల్లా కలెక్టర్ అంకిత్ చర్ల ఆసుపత్రిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇటీవలే ఒక రేడియాలజిస్ట్ వైద్య నిపుణురాలిని నియమించారు. అలాగే అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యులు, ముగ్గురు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.


**మరింత విస్తృత సేవల దిశగా కృషి - డీసీహెచ్ఎస్ డా. రవి బాబు.**

డీసీహెచ్ఎస్ డా. రవి బాబు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మద్దతుతో మరింత విస్తృత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సల మైలురాయి సాధించినందుకు చర్ల ఆసుపత్రి వైద్య బృందం డా. కె. శ్రావణి, డా. కె. శివ రామకృష్ణ ప్రసాద్ ,ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని అభినందించారు.అవసరమైన మద్దతు అందించిన జిల్లా కలెక్టర్ అంకిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఓపీ గదుల ఏర్పాటు, పరికరాల మంజూరు చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు.చర్ల ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతి చిన్న అవసరానికీ భద్రాచలం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ అవసరం లేకపోవడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణి మహిళలకు చర్ల ఆసుపత్రి ఎంతో అనుకూలంగా మారిందని, దీంతో ఆర్థిక భారం మాత్రమే కాకుండా ప్రయాణ ఇబ్బందులు కూడా గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు.

# మచ్చనాగరాజు.గాయత్రీల ఐదవ వివాహ వార్షికోత్సవంసందర్భంగావిద్యార్థులకువిద్యాసామాగ్రిపంపిణీ

### విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది

### సాఫ్ట్వేర్ ఉద్యోగి మచ్చ నాగరాజు





నేలకొండపల్లి ఏప్రిల్ 30 మీడియా టుడే

నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలోఒకటోతరగతి నుండి ఐదవ తరగతి వరకు గల విద్యార్థినీ, విద్యార్థులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పట్టణానికి చెందినమచ్చ నాగరాజు,గాయత్రి ల ఐదవ వివాహ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులకు సమ్మర్ వేకెషన్ క్లాసులకు ఉపయోగపడే విదంగా వారి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, షార్నార్స్, ఏరైసర్ లు గురువారంపంపిణీ చేసారు.నాగరాజు హైదరాబాద్ లోని డీపెన్ ఏఐ సాఫ్ట్వేర్ కంపెనీ లో సాఫ్ట్వేర్ ఉద్యోగి గాపని చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మచ్చ నాగరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే "ఉజ్వల భవిష్యత్" ఉంటుందనిచదువుతో విద్యార్థులు ఎల్లలు దాటవచ్చని చిన్నవయసు నుంచే విద్యార్థులు ఉన్నతలక్ష్యాలను ఏర్పరచుకోవాలని చెప్పారు .ఇష్టపడిచదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కల నరేష్,బీజేపీ మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం,ది రిహాబిలిటేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్,ఉత్తమ విద్యాసేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు,బొడ్డు ఉషా, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలలో మహిళలకు సంబంధించిన స్థానం కల్పించాలి

**మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడమే లక్ష్యం**

**అందుకొరకే శక్తి అభియాన్ పనిచేస్తుంది- మహిళలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి**

**మహిళలు ఓటర్లు మాత్రమే కాదు - నిర్ణయాధికారం కలిగిన నాయకులు**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య**

**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 30**

రాజకీయ లో మహిళలకు సముచిత స్థానం కల్పించడమే లక్ష్యంగా, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 'తెలంగాణ శక్తి అభియాన్' కార్యక్రమాన్ని ఉధృతం చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల భాగస్వామ్యం లేని ప్రజాస్వామ్యం అసంపూర్ణమని, అందుకే రాజకీయాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ సాధించడమే 'శక్తి అభియాన్' ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా, నిర్ణయాధికారం కలిగిన నాయకులుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.జగిత్యాల జిల్లాలోని చైతన్యవంతులైన మహిళా సోదరీమణులు, యువతులు ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన కోరారు. రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న వారు, సామాజిక మార్పు కోసం




పనిచేయాలనుకునే మహిళలు కింది సమన్వయకర్తలను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారుశ్రీమతి కృష్ణవేణి (తెలంగాణ శక్తి అభియాన్ కో-ఆర్డినేటశ్రీ సి.ఎస్. శివలాల్ నేతికర్ జిల్లాలోని ప్రతి డివిజన్, ప్రతి బస్తీ నుంచి మహిళలు ఈ ఉద్యమంలో చేరి, తమ గొంతుకను వినిపించాలని, రాబోయే రోజుల్లో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడమే తమ ధ్యేయమని గాజంగి నందయ్య అన్నారు..

# 62 మంది చిన్నారులకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేసిన జగ్గారెడ్డి

### విడతల వారీగా కొనసాగుతున్న సేవా కార్యక్రమం - విద్యార్థుల్లో ఆనందం

**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే,ఏప్రిల్ 30**



విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పా టుగా సంగారెడ్డి పట్టణంలో 62 మంది చిన్నారులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది .ఇప్పటికే తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకున్న విద్యార్థులకు విడతల వారీగా సైకిళ్లు అందిస్తున్నామని జగ్గారెడ్డి తెలిపారు. పాఠశాలకు వెళ్లడానికి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.సైకిళ్ల పంపిణీ సందర్భంగా చిన్నారులతో ముచ్చటించిన జగ్గారెడ్డి, వారి చదువు, లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 25 మంది బాలికలు, 37 మంది బాలురకు సైకిళ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, జార్జ్ మాథ్యూస్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్, మహేష్ ముదిరాజ్, రాజు, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.విద్యకు ప్రోత్సాహం, విద్యార్థులకు మద్దతు... జగ్గారెడ్డి సేవా కార్యక్రమం ప్రశంసలు అందుకుంటోంది.

# ఉత్తమ ఫలితాలు సాధించిన శిశుమందిర్ ఆచార్యులకు సన్మానం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 30 :**

కరీంనగర్ లో స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులT SSC 2026 పరీక్షల్లో విశేషంగా ఉత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా పాఠశాలలో ఆనందోత్సాహాల నడుమ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సంవత్సరం మొత్తం 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం. అందులో 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించగా, ఉమ్మారెడ్డి నిశ్విత 570 మార్కులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది.ఈ విజయానికి ప్రధాన కారణమైన ఆచార్యులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఆచార్యుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు పాల్గొని ఆచార్యులను అభినందించారు. పాఠశాల భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలను సాధించాలని ప్రధానాచార్యులు మోర రణధీర్ ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణచారి, ఎలగందుల సత్యనారాయణ, బల్మూరి కరుణాకర్ రావు, మెచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, పోలు సత్యనారాయణ, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తాటి రాజేశ్వర్ రావు, రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకుల దేవి, మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# కార్మిక వర్గానికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు-సీఎం రేవంత్ రెడ్డి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 30:**



మే డే(మే 1వ తేదీ) సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళు తున్నట్టు పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు. శ్రామికులే తమ ప్రభుత్వ అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామన్నారు. తెలంగాణ గిగ్, ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు తీసుకువచ్చినట్టు తెలిపారు.కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతోపాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు వివరించారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**ఉప్పల్, ఏప్రిల్ 30 (మీడియా టుడే ప్రతినిధి):**

దళిత రత్న అవార్డు గ్రహీతలు సంతోష్ కుమార్, కోరపాక అంజిలను బీజేపీ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్, మల్లెల నర్సింగరావు (బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు) కలిసి ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గానికి దళిత రత్న అవార్డులు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. సమాజానికి సేవా భావంతో నిరంతరం ప్రజల్లో మమేకమై సేవలు అందిస్తున్న అవార్డు గ్రహీతలను అభినందించారు. డాక్టర్. బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టుకుని రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాచారం డివిజన్ అధ్యక్షుడు కుమ్మగళ్ల నవీన్, అధికార ప్రతినిధి గోపాల్, ప్రకాష్, సాయి, ఉదయ్, వెంకటేష్, గోపి, మంజుల వాణి, టీలు, మేడ్చల్ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

### కుకునూరు గ్రామంలో విషాదం

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 30**



మెదక్ జిల్లా, వెల్దుర్తి మండలం, కుకునూరు గ్రామంలో విద్యుదాఘాతానికి గురైన రైతు చికిత్స పొందుతూ మృతి చెందాడు.గ్రామానికి చెందిన రైతు. గ్యారెల్ల పోచయ్య (50) తన పొలంలో ఈ నెల 27వ తేదీన బోరు మోటారు విఫలం కావడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు ప్రయత్నించాడు.. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన పోచయ్యను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే, పరిస్థితి విషమిం చడంతో గురువారం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. మృతునికి భార్య పోచమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారందరికీ ఇప్పటికే వివాహాలు జరిగాయని గ్రామస్తులు తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. రైతు పోచయ్య ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జిల్లా అధికారులు చెప్పేది ఒకటి క్షేత్రస్థాయిలో జరుగుతున్నది మరొకటి

**పట్టణంలో ఎక్కడ చూసినా పెట్రోల్ బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు**

**,తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**






**మెదక్ జిల్లా ప్రతినిధి (మీడియా టుడే) ఏప్రిల్ 30,**
మెదక్ జిల్లా కలెక్టర్ తో పాటు, సివిల్ సప్లై అధికారులు, రెవెన్యూ అధికారులు, జిల్లాలో పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ కు ఎటువంటి ఇబ్బంది లేదని ప్రకటనలు ఇస్తూ జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో చూస్తే జిల్లా కేంద్రంలో అలాంటి పరిస్థితిలు కనిపించడం లేదు, పట్టణవాసులతోపాటు పట్టణ చుట్టుపక్కల ఉన్న పరిసర గ్రామాల ప్రజలు పెట్రోల్ డీజిల్ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ మెదక్ పట్టణంలోనే చాలా పెట్రోల్ బంకులలో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం, ఒకవైపు రైతులు పంట చేతుకు వచ్చి వరి కోత యంత్రాలను అద్దెకు తెచ్చుకుంటున్నారు. కానీ యంత్రాలు పనిచేయాలంటే డిజిల్ అవసరం దీని కోసం రైతులు పెట్రోల్ బంకుల ముందు డబ్బాలతో నిరీక్షిస్తూ కొంటున్నారు . మరోవైపు పెట్రోల్ పంప్ల వద్ద ఆటోలలో 20, 30 డబ్బాలు వేసుకుని వచ్చి డబ్బాలలో డీజిల్ నింపుకొని వెళ్తున్నారు. ఒకవైపు అధికారులు ఎవరైనా పెట్రోల్ కొరకైనా డీజిల్ కొరకైన డబ్బాలు తీసుకొని వస్తే ఎవరికి పోయవద్దు అనే నిబంధన ఉన్న ,పంపు యజమానులు వాటిని బేఖాతరు చేస్తూ నిక్కచ్చిగా డబ్బాలలో నింపి పంపుతున్నారు. అంటే దీన్ని బట్టి అర్థం ఏం చేసుకోవాలంటే పంపు యాజమాన్యాల పైన అధికారుల నిఘ కొరవడంతో ఇష్టానుసారంగా బ్లాక్ దంతాలకు తరలిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న పెట్రోల్ పంపు యజమాన్యాలు. మరొకవైపు పెళ్లిళ్ల ముహూర్తాలు అధికంగా ఉండడంతో ఎక్కడికి వెళ్లాలన్న వాహనాలకు పెట్రోల్ డీజిల్ అవసరం ఉంటుంది అందుకు సంబంధించిన మేరకు పెట్రోల్ గాని డీజిల్ గాని లభించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం గ్యాస్ బుకింగ్ కూడా 45 రోజుల తర్వాత వస్తుండడంతో ఇబ్బంది పడుతున్నారు ప్రజలు. పెళ్లిళ్లలో గ్యాస్ తో వంటలు చేసుకుందామనుకున్న వారికి నిరాశ ఎదురవుతుంది. కానీ చాలా వరకు హోటల్లో కమర్షియల్ సిలిండర్కు బదులు డొమెస్టిక్ సిలిండర్లు కనిపిస్తున్నాయి. దీనిపై సివిల్ సప్లై అధికారులు నామమాత్రపు దాడులు చేస్తూ పూర్తిగా ఇంటికి వాడాల్సిన సిలిండర్లు హోటలలో ఉంచడం లేదని అధికారులు లేవని తెలుపుతున్నారు. కానీ జిల్లాలో ఎక్కువ శాతం హోటలలో ఇంటికి ఉపయోగించే సిలిండర్ ఉపయోగిస్తూ, ఆహార పదార్థాలు చేస్తున్నారు. ప్రతిదానిపై పది రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు. ఎందుకు ఇలా అని అడుగుతే సిలిండర్లు బ్లాక్ లో కొంటున్నామని అంటున్నారు. వీరికి సిలిండర్ ఎవరు సప్లై చేస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీ వారా లేక గ్యాస్ డెలివరీ బాయ్స్ అని తేలాల్సి ఉంది. కలిసి బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారు. ఈ విషయం చాలామంది అధికారులకు తెలిసిన స్పందించడం లేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అన్ని హోటలను పెట్రోల్ పంపుల పైన నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వాపుతున్నారు. ఈ విషయంలో ఉన్నత అధికారులు పరిశీలించి వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలకు అన్ని రకాల వసతులు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**నాణ్యమైన విద్య అందించడానికి ప్రయత్నం చేస్తాం:**

**-ఉపకులపతి ఆచార్య ఉమేష్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 30 :**
కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ ఉమ్మాపూర్లో సర్వే నెంబర్ 132/1 లో నిర్మించనున్న శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణాలకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ స్థల పత్రాలను శాతవాహన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ కి రిజిస్ట్రార్ సతీష్ కుమార్ పెద్దపల్లి కి అధికారికంగా అందజేస్తూ హుస్నాబాద్లో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల మంజూరు కాగా, భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని ఈరోజు స్థలాన్ని విశ్వవిద్యాలయానికి అందజేస్తున్నామని, త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని విద్యార్థుల కోసం ఆధునిక హాస్టల్ భవనాలు నిర్మించబడతాయని, అన్ని వసతులతో కూడిన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటవుతుందని, గ్రామీణ ప్రాంతంలోని ప్రశాంతమైన వాతావరణంలో ఈ విద్యాసంస్థ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, దీని అభివృద్ధికి ప్రభుత్వం తరఫున, స్థానిక ప్రజా ప్రతినిధిగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకున్నామని మంత్రి స్పష్టం చేస్తూ విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించి, ఇంజనీరింగ్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సాంకేతిక కళాశాలలతో పాటుగా నాణ్యమైన విద్య అందించడానికి విశ్వవిద్యాలయం నడుము కట్టిందని దాని కొరకు పరిశ్రమలతో ఎంఓయూ లు కూడా కుదుర్చుకుంటున్నామని విద్యార్థులకు అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యను అందించడమే మా ధ్యేయమని అన్ని రకాల మౌలిక వసతులను కుదుర్చుకొని మేటి ఇంజనీరింగ్ కళాశాలగా మార్చడానికి ప్రయత్నం చేస్తామని రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ తో కలిసి చెప్పారు.

# ప్రాణహిత జలాలను వినియోగంలోకి తీసుకురావాలి

- మాజీ మంత్రి జీవన్ - మేడిగడ్డ వద్ద కుంగిన పిల్లర్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలి
- ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలయింది - ప్రజలకు ఇచ్చిన ఎలాంటి హామీలు నెరవేర్చలేదు
- ముఖ్యమంత్రి విమర్శలతో కాలం గడుపుతున్నాడు - తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పింది
- కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని




**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 30**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డిజగిత్యాల జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావా వసంత, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, తో కల్సి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఉత్తర తెలంగాణే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ప్రాణ హిత జలాలు వినియోగంలోకి తీసుకురావాలని కెసిఆర్ ఆనాటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి తుమ్మడి హేటి వద్ద 152 మీటర్లు కు అంగీకరించకపోవడంతో ఆశించిన మేరకు నీరు లభ్యం అయ్యే మేడగ్గడ్డ వద్దసుమారు 300 టి ఎం సి లభ్యతతోపాటు8 నెలల పాటు నీరు అందుబాటులో ఉంటుందని మేడగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపట్టారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసి, నీటిని వినియోగంలోకి తీసుకువచ్చారు.మేడిగడగ్గ వద్ద రెండు పిల్లర్లు కుంగి పోవడంతక్షణమే మరమతు చేపట్టకుండాకెసిఆర్ ను దోషిగా చూపాలననే దురుద్దేశంతో నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచి ఏడాది గదుస్తున్న..నివేదికను కోల్డ్ స్టోరేజ్ లో పెట్టారు.ఇప్పటి వరకు కనీసం సాయిల్ పరీక్ష కూడా చేపట్టలేదు.కాంగ్రెస్ మేనిఫెస్టో లో తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపడుతామని పేర్కొని,ఉమ్మడి రాష్ట్రంలో 78 కిలోమీటర్ల కలువలు తవ్వారు.జైపూర్ వాగు ద్వారా సుందిల్ల ఎగువకు తరలించుకునే అవకాశం ఉంది.కట్టిన ఇళ్లు.. పెట్టిన పొయ్యి మాదిరి నీటిని ఎత్తిపోసేందుకు బ్యారేజ్ సిద్ధం గా ఉంది.తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ, కాలువల రీ డిజైన్ కేవలం 10 వేల కోట్లతో చేపట్టే అవకాశం ఉంది.ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ల లో మేడిగడ్డ మరమ్మతు కు చర్యలు చేపట్టలేదు..కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం చేపట్టలేదు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో కరువు అవకాశం ఉంది.రెండున్నరేళ్ల జాప్యానికి కారణం వెతికేందుకుకొత్త కుట్ర తెరపైకి తీసుకువస్తున్నారు.150 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మాణం కిషన్ రెడ్డి కి బాధ్యత అప్పజెప్పుతున్న అంటున్నారు. కిషన్ రెడ్డి ఎవరు..రేవంత్ రెడ్డి సీఎం బాధ్యత చేపట్టిన వెంటనే ఆనాడు ఈ అంశాన్ని తెరమీదికి ఎందుకు తీసుకురాలేదు .148 మీటర్ల కి ఒప్పందం కుదుర్చుకున్నకొనిరేవంత్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి ఏనాడు ఆలోచన చేయలేదు.ఎమ్మెల్సి నియామకాల్లో అమిత్ షాతో సత్ సంబంధాలతో పూర్తి చేసుకున్నారు.అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి లేఖ మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలి..చర్చలు చేపట్టాలి.. లేదంటే కేంద్ర జలవనరుల శాఖతో చేపట్టాలి..152 మీటర్లు ఎత్తు తో నిర్మాణం చేపట్టిన ఒక లిఫ్ట్ కావాలి..రెండున్నరేళ్ల మీ వైఫల్యాలు కప్పి పూచుకునేందుకు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.ప్రజలు మార్పు కోరుతున్నారు.నిద్రలో కూడా ఫోర్త్ సిటీ గుర్తు చేసుకుంటున్నారు నేను నా కుటుంబం ఆర్థికంగా బాగుపడితే చాలు.. తెలంగాణ ఏమైనా పర్వాలేదు అన్నట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు .మేడిగడ్డ మరమ్మతులపై శ్రద్ధ చేపడితే ఇప్పటికే పూర్తి అయ్యేది.కాళేశ్వరం ప్రాజెక్ట్ చేపట్టిన ఎల్ అండ్ టి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థ మరమ్మతుకు అంగీకారం తెలిపింది.రెండున్నరేళ్ల ప్రభుత్వ వైఫల్యం. .తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం జాప్యాన్ని ప్రజలు గమస్తున్నారు.జగిత్యాల లో కెసిఆర్ సభ కు జంకి రేవంత్ రెడ్డి మేడిగడ్డ వద్దకు వెళ్ళి, నిర్మాణాత్మకమైన చర్యల చేపట్టకుండా విమర్శలతోనే కాలం గడుపుతుండు..ఎల్ నినో ప్రభావం తెలంగాణ పై ప్రభావం చూపితే రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి.కేసీఆర్ దూరదృష్టితో కరువు వచ్చిన తట్టుకొని నిలబడటానికి సాగు నీరు, త్రాగునీరు అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, ఎస్ ఆర్ ఎస్ పి కి రివర్స్ పంపింగ్ నిదర్శనం.కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వర ప్రదాయిని గా మారింది.కేసీఆర్ ను దోషిగా నిలపాలని ఉద్దేశంతో మరమతు చేపట్టకుండా జాప్యం చేస్తున్నారు.రేవంత్ రెడ్డి కొత్త కుట్ర తెర పైకి తీసుకు వస్తున్నారు.మేడిగడ్డను మరమత్తు చేపట్కపోవడంతో పాటు తుమ్మడి హేట్టి వద్ద 148 మీటర్లతో బ్యారేజ్ నిర్మాణం చేపడతాం అని ఎన్నికల ప్రణాళికలో పేర్కొని నిర్మాణం చేపట్టకుండాప్రజల దృష్టిలో రేవంత్ రెడ్డి దోషిగా నిలబడబోతుండు.కరువును నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడే మేడిగడ్డ పై దృష్టి పెట్టాలి అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు.

# ఇంధన సరఫరా సక్రమంగా కొనసాగాలి

**- కలెక్టర్ అంకిత్ ఆదేశాలు - పెట్రోల్ బంకులు,ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్లతో సమీక్ష**

**- బ్లాక్ మార్కెటింగ్‌పై హెచ్చరిక**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్30(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెట్రోల్, డీజిల్ లభ్యతపై జిల్లా కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్ అంకిత్ గురువారం పెట్రోల్ బంక్ యజమానులు,ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఇంధనం అందుబాటులో లేక ఇబ్బందులు తలెత్తుతున్న విషయాన్ని ప్రస్తావించారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు అన్ని వేళలా అందుబాటులో ఉండి పెట్రోల్, డీజిల్,ఎల్పిజి సరఫరాను నిరంతరంగా కొనసాగించాలని ఆదేశించారు. చమురు కంపెనీలకు ముందస్తుగా ఇండెంట్లు సమర్పించి, బంకుల్లో తగిన నిల్వలు ఉంచుకోవాలని సూచించారు. సమావేశానికి బీపీసీఎల్,ఐఒసిఎల్ సేల్స్ అధికారులు హాజరుకాగా ,హెచ్పిసీఎల్ ప్రతినిధి గైర్హాజరుపై కలెక్టర్ వివరణ కోరారు. ఈ సందర్భంగా బంక్ నిర్వాహకులు ఇండెంట్లు సమర్పించినప్పటికీ చమురు కంపెనీలు సకాలంలో సరఫరా చేయడం లేదని, కొన్నిసార్లు ఇండెంట్లు రద్దు చేస్తున్నారని సమస్యలను వివరించారు.ఈ అంశాలపై స్పందించిన కలెక్టర్, ప్రజలకు నిత్యవసరాలు, వ్యవసాయం, పరిశ్రమల అవసరాలకు ఇంధన సరఫరా




ఎలాంటి ఆటంకం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే చట్టవ్యతిరేక చర్యలపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ. ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం తగదు

**స్థలం కేటాయింపు పై జిల్లా మంత్రి జోక్యం చేసుకోవాలి - మే 15 లోపూ కేంద్రియ విద్యాలయంకు స్థలం కేటాయింపు చెయ్యాలి.**

**లేని పక్షంలో మే 15 జిల్లా కేంద్రంలో నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి గారు నిరాహార దీక్ష చేస్తారు**

**బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్.**



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 30**
జగిత్యాల : విద్యార్థుల భవిష్యత్ తో నాయకులు చెలగాటం ఆడడం సరికాదని, తక్షణమే కేంద్రియ విద్యాలయం కు స్థలం కేటాయించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానీక ప్రెస్ క్లబ్ లో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నవోదయ, కేంద్రియ విద్యాలయాలను మంజూరు చేసిందన్నారు. కోరుట్ల లో ఏర్పాటూ చేసిన నవోదయ విద్యాలయం ఏర్పడి, ఏడాది కాలం పూర్తయ్యిందని గుర్తు చేశారు. కానీ జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో వాలంతరి లో స్థలం 10 ఎకరాలు కేటాయించడం ఎందుకు ఇబ్బంది అవుతుందో స్థానిక ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఏ పార్టీలో ఉన్నాడో తెలియని నాయకులు, అభివృద్ధి కోసం పార్టీ మారిన నాయకులు, అభివృద్ధికి చిహ్నంగా నిలిచే కేంద్రియ విద్యాలయంకు స్థలం కేటాయించడంలో ఎందుకు తాత్సరం చేస్తున్నారని శ్రావణి ప్రశ్నించారు. నిజామాబాద్ లోని కలికోట లో ఎప్పుడో స్థలం కేటాయింపు జరిగిందని, వనపర్తి లో స్థలం కేటాయింపు జరిగిన జగిత్యాలలో ఎందుకు స్థల కేటాయింపునకు నిర్లక్ష్యం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం, మంత్రులను కలిసి అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే గారూ, ఫోటోలు, ప్రెస్ మీట్ లు పెట్టి ప్రచారం చేసుకోవడం మానుకోవాలని, పనిచేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని శ్రావణి హితవు పలికారు. విద్యార్థుల భవిష్యత్ తో స్థానిక ఎమ్మెల్యే ఆడుకుంటున్నారని, స్వార్థం, స్వలాభం కోసం ఎమ్మెల్యే ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో కేంద్రియ విద్యాలయం స్థలం కేటాయింపు విషయంలో జిల్లా మంత్రి జోక్యం చేసుకోకపోవడం విచారకరం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడికి మంత్రి తలోగ్గారా? లేదా మంత్రి జగిత్యాల విషయంలో జోక్యం చేసుకోవడం లేదా అనే విషయం పై స్పష్టత ఇవ్వాలన్నారు. కేంద్రియ విద్యాలయం స్థలం కేటాయింపు విషయంలో నిర్లక్ష్యం పై జిల్లా మంత్రి తక్షణమే స్పందించాలన్నారు. జిల్లా అభివృద్ధి గురించి గాని, జిల్లా ప్రజల గురించి గానీ, జిల్లా విద్యార్థుల భవిష్యత్ పై మంత్రిగారికి కనీసం బాధ్యత లేదా అని శ్రావణి గారూ ప్రశ్నించారు. కేంద్రియ విద్యాలయం స్థలం కేటాయింపు విషయం పై నాయకుల చిత్తశుద్ధి లోపమా? లేదా లోపాయికారి ఒప్పందమా అనేది అనుమానం కలుగుతుందన్నారు. కేంద్రియ విద్యాలయానికి స్థలం కేటాయింపు చేయాలనీ, ఏ పార్టీలో ఉన్నాడో తెలియని ఎమ్మెల్యేని, జిల్లా మంత్రిని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామని, మే 15 లోపు స్థలం కేటాయింపు జరగకపోతే, మే 15 న జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్డివో కార్యాలయం ఎదుట కేంద్రియ విద్యాలయం కు స్థలం కేటాయించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి గారు నిరాహార దీక్ష చేపడతారు. విద్యార్థుల భవిష్యత్ కు భారతీయ జనతా పార్టీ ఎంత దూరం అయినా వెళ్తామని హెచ్చరించారు. కేంద్రియ విద్యాలయం రావడం కేవలం విద్యార్థుల భవిష్యత్ కోసం మాత్రమే కాదని, ఈ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. కాబట్టే కేంద్రియ విద్యాలయం ప్రాధాన్యత, విద్యార్తుల భవిష్యత్, ప్రాంత అభివృద్ధికై తప్పనిసరిగా నిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్,42వ వార్డ్ కౌన్సిలర్ మిమ్మల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు,జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్,జిల్లా కార్యదర్శి పాత రమేష్,పూదరి శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, గట్టిపల్లి జ్ఞానేశ్వర్,పవన్ సింగ్,రవితేజ,గంగరాజం మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్న మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

## - చిన్నారి జ్యోత్స్నకు కొత్త జీవితం - వారం రోజుల్లోనే హార్ట్ సర్జరీ ఏర్పాట్లు




**అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు,ఏప్రిల్ 30(మీడియా టుడే ):** దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన చిన్నారి జ్యోత్స్న గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తక్షణ స్పందనతో ఆమెకు ప్రాణాధారం కల్పించారు. పేద కుటుంబానికి చెందిన చిన్నారి చికిత్సకు భారీ ఖర్చు అవసరమవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చివరి ఆశగా ఎమ్మెల్యేను ఆశ్రయించగా, వెంటనే స్పందించిన ఆయన "నేనున్నాను" అంటూ భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి, కేవలం వారం రోజుల్లోనే చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అనంతరం చిన్నారిని హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ కు తరలించి నిపుణుల పర్యవేక్షణలో హార్ట్ సర్జరీ నిర్వహించారు. శస్త్రచికిత్స విజయవంతం కావడంతో చిన్నారి ప్రస్తుతం కోలుకుంటోంది. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ మా బిడ్డకు కొత్త జీవితం ఇచ్చారు అని అన్నారు. అనారోగ్య బాధితులకు తక్షణ సహాయం అందించడంలో ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ముందుంటారని స్థానికులు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.

# చావా కిరణ్ కుమార్‌ని ఘనంగా సన్మానించిన పార్టీ నాయకులు

**నేలకొండపల్లి ఏప్రిల్ 30మీడియా టుడే**

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చారాష్ట్రకార్యవర్గసభ్యుడిగా నియమితులైన సందర్భంగా భారతీయజనతాపార్టీనేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చావా కిరణ్ కి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చావా కిరణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రైతాంగ సమస్యలపై సమశీల పోరాటం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం మండలంలోని పార్టీ కార్యకర్తలు అందరూ కృషి పని చేయాలని ఆయన పిలుపు ఎక్కారు జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు పార్టీ సీనియర్ నాయకులు భవనాశ దుర్గారావు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లు మల్లబోయిన



గోవిందరావు బాజా రామకృష్ణ కిసాన్ మండల అధ్యక్షులుపుట్టాసత్యనారాయణ బిజెపి సీనియర్ నాయకులు సూర్య పల్లి జ్ఞాన రత్నం గల్లా చక్రపాణి కొండా హర్షవర్ధన్ కట్ట అప్పారావు కందరబొయిన గోపి తుపాకుల సతీష్ తంగిళ్ళ సతీష తదితరులు పాల్గొన్నారు.

# 10.50 కోట్లతో అతి భారీ రాజగోపురం నిర్మాణం

**అగ్ర శైవక్షేత్రంగా బొంతపల్లి వీరభద్రస్వామి దేవస్థానం**

**శ్రీరంగం, అరుణాచలం ఆలయాల శైలిలో ఈ రాజగోపురము**

**రోజుకు 50కి పై పూజలు భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం**

సంగారెడ్డి జిల్లా :మీడియా టుడే, ఏప్రిల్ 30

తెలంగాణలోని ప్రముఖ శివక్షేత్రాల్లో ఒకటైన బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం భక్తుల రద్దీతో నిత్యం కళకళలాడుతోంది. ప్రత్యేక పూజలు, విశిష్ట సేవలతో ఈ దేవాలయం రాష్ట్రవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తోంది. ఆలయంలో ప్రతిరోజూ 50కు పైగా పూజలు నిర్వహించడం ప్రత్యేకత. అభిషేకం, రుద్రాభిషేకం,9శ్రీ చక్రాలతో ప్రత్యేక పూజ ,కుంకుమార్చన, వివిధ వ్రతాలు, అగ్నిగుండాలు, నిత్య కళ్యాణం, వడిబియ్యం అన్నపూజ, పుట్టు వెంట్రుకల సమర్పణ, వాహన పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. భక్తులకు సేవలందించడంలో భాగంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 12:30 నుంచి 2 గంటల వరకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో సంప్రదాయ దుస్తులతో రావాలని సిబ్బంది సూచిస్తున్నారు. ఇక ఆలయ ప్రతిష్టను మరింత పెంచేలా తెలంగాణలోనే అతి భారీ రాజగోపురం నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. ఆలయ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిర్మాణానికి ఇప్పటివరకు రూ.1.50 కోట్లు ఖర్చు కాగా, పూర్తి నిర్మాణానికి సుమారు



రూ.10.50 కోట్ల వ్యయం అవుతుందని తెలిపారు. శ్రీరంగం, అరుణాచలం ఆలయాల శైలిలో ఈ రాజగోపురాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. దేవస్థానానికి సంవత్సరానికి సుమారు రూ.1.75 కోట్ల ఆదాయం వస్తోందని నిర్వాహకులు తెలిపారు. భక్తుల విశ్వాసం ఆలయ వైభవం-అభివృద్ధి లక్ష్యం... మూడు కలిసిన క్షేత్రంగా బొంతపల్లి దేవస్థానం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ఆలయ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారీ రాజగోపురాము మహత్తర కార్యక్రమంలో భక్తులు, దాతలు ముందుకు వచ్చి భాగస్వామ్యం కావాలని వస్తు రూపేణా నగదు రూపేణా దాతలు ముందుకు రావాలి గొప్ప ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ఈ రాజగోపుర నిర్మాణంలో అందరూ తమవంతు సహకారం అందిస్తే, స్వామివారి కృపకు పాత్రులు అవుతారని ఆయన తెలిపారు. తాను పదవిలోకి వచ్చిన తర్వాత ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేశామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.

# సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు

**మెదక్ జిల్లా (మీడియా టుడే) 30 ఏప్రిల్**

మెదక్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం నర్సాపూర్ పరిధిలో సఖి సెంటర్. రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ తనిఖీ మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు అందాలని, మెదక్ జిల్లాలో అంగన్వాడీల పనితీరు ఆదర్శంగా ఉందనీమహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ అన్నారు గురువారం నర్సాపూర్ పరిధిలో నిర్వహిస్తున్న సఖి - కేంద్రము. రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ నుమహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ తనిఖీ చేశారు. ముందుగా సఖి సెంటర్లో రిజిస్టర్లని తనిఖీ చేస్తూ క్లిష్టమైన కేసులను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మహిళలు పని చేసే చోట కలిగే ఇబ్బంధులని




గురించి మహిళలపై లైంగిక దాడి చట్టము పై కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్నఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లీబిడ్డలకు సంపూర్ణ పోషకాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, సంబంధిత అంగన్వాడి సిడిపిఓలు , అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్‌టీజింగ్‌పై షీ టీమ్స్ ఉక్కుపాదం




**మెదక్ జిల్లా (మీడియా టుడే) ప్రతినిధి. ఏప్రిల్ 30**

ఏప్రిల్ నెలలో 8 ఎఫ్ఐఆర్‌లు, 8 ఈ--పెట్టి కేసులు56 మందికి కౌన్సెలింగ్.. 40 అవగాహన కార్యక్రమాలుజిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ జిల్లాలో మహిళలు, బాలికల భద్రత కోసం షీ--టీమ్స్ కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఏప్రిల్ నెలలో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన వారిపై 8 ఎఫ్ఐఆర్‌లు, 8 ఈ--పెట్టి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూప్రాన్ సబ్‌డివిజన్‌లో 16 మంది, మెదక్ సబ్‌డివిజన్‌లో 40 మంది.. మొత్తం 56 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మహిళలను గౌరవించాలని, చట్టవిరుద్ధ చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బస్‌స్టాప్‌లు, రద్దీ ప్రాంతాల్లో షీ--టీమ్స్ ఆధ్వర్యంలో 40 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, బాల్యవివాహాల నిరోధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా మహిళలను వేధించినా, అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్--100 లేదా షీ--టీమ్ వాట్సాప్ నంబర్ 8712657963కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండకముందే బాలికల వివాహాలు జరిగితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పనిచేస్తోందని, మానవ అక్రమ రవాణా, ఆర్గనైజ్డ్ నేరాలపై సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 30 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో వంగర కనకలక్ష్మీ అనే లబ్ధిదారుకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. బిల్లుల విషయంలో ఆందోళన చెందవద్దన్నారు. దశల వారీ బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోదారి తిరుపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు నోముల అనిల్ కుమార్, గోదారి రాజమల్లు, ఇనుకొండ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ 2వవార్షికోత్సవ వేడుకలు



**నిజామాబాదు, ఏప్రిల్ 30 (మీడియా టుడే ప్రతినిధి):** మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ 2వవార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు నిజామాబాదు నగరం లోని ఆర్ అ బి గెస్ట్ హౌస్ లో రాజకీయ ప్రముఖుల చేతుల మీదుగా వేడుక జరిగింది. 2వవార్షికోత్సవ సందర్భంగా మహిళా జర్నలిస్ట్ ల అసోసియేషన్ సభ్యులు టిపిసీసీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ తో 2వవార్షికోత్సవ ఆల్బంఆవిష్కరణ(ఇనార్గానేషన్) చేసారు. కేక్ కటింగ్ చేస్తూ అధ్యక్షురాలు బైస సంగీత కు కార్యవర్గానికి లావణ్య ,అనిత, ఆశ్ర,అర్చన సహస్ర,రజిత,తులసి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా జర్నలిస్ట్ లు వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందించారు. మునుముందు మరెన్నో మంచి కార్యక్రమాలు చేయాలని చెప్పారు. తదుపరి మహిళా జర్నలిస్ట్ లు మహేష్ కుమార్ గౌడ్ ని శాలువ ,పుష్ప గుచ్ఛంతో సన్మానించారు. అదే విధంగా నగర మేయర్ ఉమారాణి ని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షురాలు బైస సంగీత మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఆరోగ్యన్ని దృష్టిలో ఉంచుకొని వారి కై హెల్త్ కాంప్ లు , జర్నలిస్ట్ ప్రయోజనార్థం ఇతర స్వచ్ఛంద కార్యక్రమాలు సంస్థ ఏర్పాటు చేస్తోంది అన్నారు. ఇక ముందు కూడా ఎన్నో కార్యక్రమాలు జర్నలిస్టు ,ప్రజలకు ప్రయోజనాత్మకంగా ఉండే కార్యక్రమాలు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర నాయకులు రామకృష్ణ ,సీనియర్ జర్నలిస్ట్ లు గోవిందరాజ్,జగ్మోహన్ ఇతర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐఏఎస్‌కి టీజీవో కార్యవర్గం ఘన స్వాగతం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టిఎస్, ఐఏఎస్ కి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన స్వాగతం తెలియజేశారు, ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచడానికి గెజిటెడ్ అధికారులు పూర్తి సహకారం అందిస్తామని వివరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీజీవో ముందుండి పనిచేస్తుందని తెలియజేశారు, ములుగు జిల్లాలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగినప్పుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమ్మక్క సారక్క లను జాతర టైములో దర్శనమునకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసిన సందర్భాన్ని గుర్తు చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కనపర్తి వెంకటేశ్వరరావు, బి. హరీష్, డి. బాలాజీ, తాజుద్దీన్, ఎం సతీష్, బి. శారద, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నారి విజయలక్ష్మి, బి. కిషోర్ బాబు, స్టాటిస్టికల్ ఆఫీసర్స్ శ్రీకాంత్, పొట్ట పెంజర రామయ్య, పవన్ కుమార్, డాక్టర్ వేణుమాధవ్, డి సి హెచ్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, సిపిఓ శ్రీనివాసరావు, డీఎస్ఓ చందన్ కుమార్, డిపిఓ రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాల్వొడ్డు తీగలవంతెన నిర్మాణ పనులు వేగవంతంగా విస్తరించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**-మున్నేరు రిటైనింగ్ వాల్ ఇరువైపులా నిర్మాణం సకాలంలో నాణ్యతతో పనులు జరగాలి.**

**-మున్నేరు భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.**

**-మున్నేరు కేబుల్ బ్రిడ్జ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ నిర్వాసితులకు కేటాయించే వెంచర్ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం మున్నేరు నది పై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.గురువారం ఖమ్మం కేంద్రంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూ నిర్వసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్నేరు నది పై ఉన్న రాజీవ్ గృహకల్ప, రంగనాయక గుట్ట, ప్రకాష్ నగర్ చెక్ డ్యాం లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూనిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పనులు జరగాలని అన్నారు. బైపాస్ నుంచి తీగల వంతెన వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న, చిన్న గ్యాప్ లు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, .మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు ప్రధాన రహదారి, అంతర్గత రోడ్డు, నగరంకు సులుభతరం చేసే విధమంగా ఓవర్ నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ప్రత్యేక వెంచర్ తో భూ విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నగరంలో మున్నేరు పై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడువులోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే నిర్మాణపనులు వేగంగా విస్తరించాలని అన్నారు. తీగలవంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్&బీ ఎస్ఇ యాకుబ్, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, మిషన్ భగీరద అధికారులు వాణి, పుష్పలత, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు జయచందర్, వినయేందర్ రెడ్డి, టి.ఎన్.ఓ.ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల జిపిఎఫ్ చెల్లింపులు పూర్తికాలేదు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
2025 అక్టోబర్ వరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సమర్పించిన జిపిఎఫ్ బిల్లుల చెల్లింపులు పూర్తిఅయినట్లు ప్రభుత్వం చేస్తున్న ప్రచారం లో ప్రచారం తప్ప వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ నేడొక ప్రకటనలొ తెలిపారు.ఖమ్మం జిల్లాలో 2025 అక్టోబర్ లోపల జిపిఎఫ్ బిల్లులు సమర్పించిన పెన్షనర్లు తమ జిపిఎఫ్ నిధులు జమ అవుతాయనుకున్న వారి ఆశలు అడియాశలయ్యాయని ఎస్జిపిఏటి జిల్లా నాయకులు తమ ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేసారు.2025 అక్టోబర్ కు ముందుగానే మా జిపిఎఫ్ బిల్లులు సమర్పించామని, అయినా మా జిపిఎఫ్





బకాయిలు జమకాలేదని పెన్షనర్లు ఆవేదన చెందుతున్నారని సంఘ నాయకులు తమ ప్రకటనలో తెలిపారు.ప్రతినెలా పెన్షనర్ల బకాయిలు కోసం వందల కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పే ప్రకటనలకు ఆచరణలో పొంతనకుదరటం లేదని పరిశపుల్లయ్య,రాయలరవికుమార్ తమప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల బకాయిలను సత్వరం చెల్లించి ఆదుకోవాలనే చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే ఇప్పటికైనా 2025 అక్టోబర్ లోగా ఉన్న జిపిఎఫ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా శాఖ డిమాండ్ చేస్తున్నదని పరిశపుల్లయ్య, రాయల రవికుమార్ తమ ప్రకటనలో తెలిపారు.

# నన్ను ఎప్పుడు బాగు చేస్తారు

**కానకుంట రోడ్ల దుస్థితిపై ప్రజల ఆగ్రహం**

**నిధులు మంజూరైనా... పనులు ఎక్కడ? అధికారులపై విమర్శలు**

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే , ఏప్రిల్ 29:**
సంవత్సరాల క్రితం పని మొదలు పెట్టారు కానీ ఎప్పుడు పూర్తి చేస్తారు...? ఇదే ప్రశ్నగా కానకుంట గ్రామ ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు. గుమ్మడిదల మండలంలోని కానకుంట రోడ్డు పూర్తిగా దెబ్బతిని, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.గత కొంతకాలంగా రోడ్డు పరిస్థితి మరింత దయనీయంగా మారింది. పగుళ్లు, గుంతలతో నిండిపోయిన ఈ రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రెండు చక్రాల వాహనదారులు తరచూ జారిపడుతూ గాయపడుతున్నట్లు స్థానికులు తెలిపారు.ఇప్పటికే ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా, పనులు మాత్రం ముందుకు సాగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ప్రజాప్రతినిధులు, అధికారులు పలుమార్లు హామీలు ఇచ్చినా అమలు కావడం లేదని విమర్శిస్తున్నారు.రోజూ ఈ రహదారిపై ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని గ్రామస్తులు అంటున్నారు.ఇటీవల అధికారులు రోడ్డు పరిస్థితిని పరిశీలించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి మరమ్మత్తు పనులు చేపట్టలేదు. దీంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని, లేకపోతే ఆందోళనకు దిగుతామని గ్రామస్తులు, విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నారు.

# గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలి

**ఐటీడీఏ పీఓ బి. రాహుల్ - ఇండోర్ స్టేడియం, యంగ్ ఇండియా పాఠశాలల పనుల పరిశీలన**




**భద్రాచలం/దుమ్ముగూడెం, ఏప్రిల్30(మీడియా టుడే):**
పిహెచ్సి పరిధిలోని గ్రామాలలోని గిరిజనులకు వైద్యం పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సూపర్వైజర్లు వారి విధులను సక్రమంగా నిర్వహించి గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారం దుమ్ముగూడెం మండలంలో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి ములకపాడు పీహెచ్సీ, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండోర్ స్టేడియం, యంగ్ ఇండియా పాఠశాలను ఆయన పరిశీలించారు. ముందుగా ములకపాడు పీహెచ్ఎని సందర్శించి రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.సాధారణ కాన్పులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూడాలని, గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని డెలివరీ కోసం వచ్చే మహిళలకు సంబంధించిన పూర్తి వివరాలు రికార్డులో పొందుపరచాలని అన్నారు.అనంతరం వార్డులు, ల్యాబ్ లు, స్టోర్ రూమ్ లు పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.2 కోట్ల 23 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తయిన ఇండోర్ స్టేడియం,200 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న యంగ్ ఇండియా పాఠశాలలను ఆయన పరిశీలించి చుట్టూ ట్రావెలింగ్ సక్రమంగా చేయించాలని అలాగే వచ్చేనెలలో ప్రారంభమవుతున్నందున ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ రామ్, డిఇ హరీష్, హౌసింగ్ ఏఈ నితిన్, అగ్రికల్చర్ ఏవో నవీన్ కుమార్, డిప్యూటీ పిఎమ్ఓ పాయం శ్రీనివాస్ రావు, ఆర్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి


**ప్రిన్సిపాల్ నాని ప్రసాద్**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 30 (మీడియా టుడే)**
మిర్యాలగూడ లోని దిలావర్ పూర్ వద్ద గల కేంద్రియ విద్యాలయం లో 2026-27 ఇంటర్ మొదటి సంవత్సరం లో ఎంపిసీ, బైపిసీ, ఎంఈసీ లో అడ్మిషన్ల కొరకు ఆఫ్ లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు నేరుగా పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని ప్రకటనలో తెలిపారు.

## బీసీ సంక్షేమ శాఖకు ప్రభుత్వ సలహాదారుగా వి.హనుమంతరావు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు అభివృద్ధి శాఖకు సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు ని ప్రభుత్వ సలహాదారుగా నియమి ంచడం హర్షణీయ విషయం. ఆయనకు క్యాబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఈ కీలక బాధ్యతలను అప్పగించడం అభినందనీయం.ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి రంగారావు వి. హనుమంతరావు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## శాతవాహన వాణిజ్య కళాశాలలో పరిశోదక విద్యార్థినికి పిహెచ్డి పట్టా

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 30 :**



శాతవాహన విశ్వవిద్యాలయంలోని కామర్స్ విభాగంలో స్మిత మహీంద్రాకర్ పరిశోధక విద్యార్థి "వర్కింగ్ ఆఫ్ యూపీఐ సిస్టం ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశం పైన పిహెచ్డి మౌఖిక పరీక్షను పూర్తి చేసుకుని డాక్టరేట్ పట్టాను డాక్టర్ డి. హరి కాంత్, కామర్స్ విభాగాధిపతి పర్యవేక్షణలో పూర్తి చేసారు. కామర్స్ విభాగంలో సమాజానికి ఉపయోగపడే ఒక మంచి అంశం పైన పరిశోధన జరిగిందని డాక్టర్ డి.హరికాంత్ పరిశోధక విద్యార్థి స్మితని అభినందించారు. శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ రిజిస్టర్ ప్రొఫెసర్ పెద్దపల్లి సతీష్ కుమార్ ని కలిసి ధన్యవాదములు తెలిపారు. స్మిత కామర్స్ విభాగం లో వర్కింగ్ ఆఫ్ యూపీఏ సిస్టం ఇన్ తెలంగాణ -ఎ స్టడీ అనే అంశం పైన చేసిన పరిశోధన కాను పిహెచ్డి లభించిందని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు.

## ప్రమాద భీమా చెక్కు అందజేత



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 30:**
రాయికల్ పట్టణానికి చెందిన గాయత్రి బ్యాంకు ఖాతాదారులైన కటుకం లక్ష్మీకాంతం పమాద వశాత్తు మృతి చెందగా... గురువారం గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా నామిని అయిన భార్య కటుకం మాధవికి లక్ష రూపాయల చెక్కును ఎంపిడిఓ చిరంజీవి, బ్రాంచి మేనేజర్ మధు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆఫీసర్ రాము, జూనియర్ ఆఫీసర్ ఆసీపుద్దీన్, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## నీట్ (యు జి ) పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు**

**పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ - పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : కమిషనరేట్ పరిధిలో నిర్వహించే నీట్ (యు జి) -2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 7:00 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నీట్ (యు జి)2026 పరీక్ష కేంద్రాలు 1) ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.2 ) ప్రభుత్వం హై స్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం. 3) ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్సి కాలనీ, ఎన్ఎస్టి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం, 4) ప్రభుత్వం మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం5) యూనివర్శిటీ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం. 6) కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్7) గవర్నమెంట్ హై స్కూల్ నయాబజార్ ఖమ్మం.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానము




**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 30:**
రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను గురువారం సర్పంచి తలారి నాగమణి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల సాధనలో ఉపాధ్యాయుల పని తీరు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రణయ్, ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్యామల, నాయకుడు తలారి రాజేష్, ఉపాధ్యాయులు వేముల మధు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధిపత్యం

**- ఎమ్మెల్యే, డిఎస్పిడి చేతుల మీదుగా విద్యార్థులకు సన్మానం.**

**- నాణ్యమైన విద్య అందించేందుకు కట్టుబడి ఉన్నాం -**

**కరస్పాండెంట్ మహమ్మద్ ఖాదర్.**



**మణుగూరు ,ఏప్రిల్ 30(మీడియా టుడే):**
మణుగూరు,ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పదో తరగతి ఫలితాల్లో విశిష్ట విజయాన్ని సాధించిందని ఎండి యూసఫ్ షరీఫ్ తెలిపారు. ఈ విద్యాసంస్థ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి మండల స్థాయిలో టాప్ స్థానాలను కైవసం చేసుకోవడం గర్వకారణమన్నారు.కరస్పాండెంట్ మహమ్మద్ ఖాదర్ వివరాల ప్రకారం నరేందర్ 586 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, త్రిశాంత్, డి.వి.ఎస్.ఎన్ రాజు తలా 578 మార్కులు, జస్వంత్ 577, షణ్ముఖ ప్రియా 575 మార్కులు సాధించారు. స్పందన, ధరణి ప్రియా తలా 572, హంసిక్, మేఘన తలా 571, జీవన్ 570 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.డైరెక్టర్లు జాన్ మియా ఖాన్, యాకూబ్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఈ విజయాన్ని సాధించాయని తెలిపారు. భవిష్యత్తులో మరింత నాణ్యమైన విద్య అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి రవీందర్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ప్రతిభ వెలుగులోకి రావడం ఆనందదాయకమని, మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో అశ్వాపురం ఎక్స్ లెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ లెనిన్ విజయ్ కుమార్, బయ్యారం ప్రిన్సిపాల్ సురేష్ ,నరేందర్, నర్సారెడ్డి మరియు బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**త్రిపురారం మండలం,నల్గొండ జిల్లా ఏప్రిల్ 29 మీడియా టుడే**
మాడుగులపల్లి మండలం గారకుంటపాలెం,ధర్మపురం, మరియు త్రిపురారం మండలం కొనతాలపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రికార్డులను పరిశీలించి,సకాలంలో లారీలు రాక కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఇబ్బంది లేకుండా చూసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందని. ఈ ప్రజా పాలన పేరుతో మాటలకే పరిమితమైన ఈప్రభుత్వానికి త్వరలో రైతులు బుద్ధి చెప్తారు అని అన్నారు. ధాన్యం నేరుగా కాంటా వేయకుండా నిర్లక్ష్యం చేస్తే రైతులతో కలిసి ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గారకుంటపాలెం సర్పంచ్,పెద్ది కృపాకర్,కన్నెకల్ సర్పంచ్ సన్నల నాగరాజు,కేశవపురం సర్పంచ్ ఉరా సరిత రమేష్, గోపాల పురం సర్పంచ్ వీరబోయిన నాగరాజు,ధర్మపురం మాజీ సర్పంచ్ చింతారెడ్డి యాదగిరి రెడ్డి,బి.ఆర్.యస్ పార్టీ మండల బాధ్యులు పగిళ్ల సైదులు,రమేష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**-హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 30 :**
కోహెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పీసీసీ జనరల్ సెక్రటరీ సౌజన్య,మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, కోహెడ సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆఫ్ లైన్ నుండి ఆన్ లైన్ కి ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు రావడం వల్ల మళ్ళీ ఆఫ్ లైన్ లో కొనుగోలు కేంద్రాలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ రైతులకు మనం అండగా ఉన్నామని తెలియడానికి ఐదుగురు సభ్యులతో కమిటీ వేస్తున్నాం.గ్రామాల్లో తాగునీరు సరఫరా లో ఇబ్బందులు రాకుండా చూసే బాధ్యత మనది అధికారులతో సమన్వయం చేయడానికి ఈ అంశం మీద ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నాం.ప్రభుత్వం పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో మంచి అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి మనమంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నాం.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి బడి బాట కార్యక్రమంలో భాగంగా అడ్మిషన్ల సంఖ్య పెంచేలా ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటెల చర్యలు తీసుకోవాలికోహెడ మండలంలో ప్రతి గ్రామంలో ఆర్వీఎం మెడికల్ కాలేజీ ద్వారా హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నాం అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి.గ్రామాల్లో ప్రతి బూత్ లో బిఎల్ఏ నియమించాలి ఓట్ల సవరణ సర్ ద్వారా బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారు.తొలగించే ఓట్లు జాగ్రత్తగా పరిశీలించారు దొంగ ఓట్లు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకోవాలి.ఈ సమావేశంలో గ్రామాలు వేరు వేరుగా కూర్చొని సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామాల సమస్యలు,పెండింగ్ పనులు అంశాలు చెప్పడంతో పాటు ఐదు అంశాలపై ఐదుగురు సభ్యులతో కమిటీ ఇవ్వాలి.గ్రామాల్లో,మండలాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలిప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# శ్రీ చావా శ్రీహరి జీవిత ప్రస్థానం

**(ఒక స్నేహితుని జ్ఞాపకాలలో)**



ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం పరిధిలోని మూటాపురం గ్రామ నివాసులు అయిన శ్రీ చావా కృష్ణయ్య గారు సుశీలమ్మ గారి దంపతులకు నాలుగో సంతానముగా శ్రీ చావా శ్రీహరి గారు జన్మించారు. చిన్ననాటి నుంచే కష్టనష్టాలను ఎదుర్కొంటూ, తన జీవితాన్ని స్వయంగా తీర్చిదిద్దుకున్న వ్యక్తి ఆయన.తన ప్రాథమిక విద్యను మూటాపురం ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు అభ్యసించారు. అనంతరం ఆరవ తరగతి నుండి రాజేశ్వరపురం గ్రా నా పాఠశాలలో చదువును కొనసాగించారు. మూటాపురం నుండి రాజేశ్వరపురం సుమారు 4 కిలోమీటర్ల దూరం ఉండేది. అయినప్పటికీ చదువుపై ఉన్న ఆసక్తి, పట్టుదలతో ఆయన వెనుకడుగు వేయలేదు. తనతో పాటు మరికొంతమంది విద్యార్థులను తీసుకొని, ఆ రూట్ లో బస్సులను నడిపే డ్రైవర్ కండక్టర్లతో వాదులాడి, విద్యార్థులు ఉచితంగా బస్సులో ప్రయాణించే సౌకర్యం కల్పించుకొని స్కూల్‌కు వెళ్లడం ఆయనలోని నాయకత్వ గుణాలకు నిదర్శనం.పదవ తరగతి పూర్తిచేసిన అనంతరం, ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు నేలకొండపల్లి కళాశాలలో అభ్యసించారు. ఆ తరువాత ఖమ్మంలో డిగ్రీ పూర్తి చేసి తరువాత కొంతకాలం నాయకన్ గూడెం పేపర్ మిల్లులో పనిచేసినా, విద్యపై ఉన్న తపన తగ్గలేదు. తిరిగి చదువును కొనసాగించి బీఈడీ పూర్తి చేశాడు . ఖమ్మంలో డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి సంఘ నాయకుడుగా ఎదిగి ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రెసిడెంట్‌గా ఎన్నికై విద్యార్థుల నమ్మకాన్ని గెలుచుకున్నారు.1981 మే 1వ తేదీన, తన అక్కయ్య గారి కుమార్తె అయిన శ్రీమతి నంబూరి సరస్వతి గారిని ఆదర్శవంతంగా వివాహం చేసుకున్నారు.

జీవితంలో ఎన్నో అటు పోట్లు ఎదురైనా, ఆయన వెనుదిరగలేదు. రాజకీయాల నుండి వైదొలిగిన అనంతరం కొత్తగా జీవితాన్ని మొదలుపెట్టి, కృషితో ముందుకు సాగి, చివరకు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సంపాదించారు. వేరు వేరు ప్రాంతాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ తన స్వగ్రామం లాంటి మల్లెపల్లి పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలందిస్తూ, అనేక మంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన ఒక విలువలతో జీవించిన ఆదర్శవంతమైన గురువు.నాకు వ్యక్తిగతంగా శ్రీహరి గారు అత్యంత సన్నిహితుడు. ఆయనతో ఉన్న స్నేహబంధం నా జీవితంలో ఒక ప్రత్యేక స్థానం పొందింది. సుమారు మూడు సంవత్సరాల క్రితం ఆయనకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కావడంతో, చికిత్స కోసం అనేక ప్రయత్నాలు చేశారు. ఆ సమయంలో ఆయన నన్ను సంప్రదించి మెడికల్ బిల్లుల విషయంలో సహాయం కోరారు. మేమిద్దరం కలిసి ఆ ప్రక్రియ పూర్తి చేసి, కొంత సహాయం అందింది.అలాగే ఆయనకు ఉన్న కోఆపరేటివ్ సమస్య పరిష్కారానికి సంబంధించి మంత్రి గారిని కలిసే అవకాశం కూడా కల్పించాను. ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ ఆయనలోని ధైర్యం ఎప్పుడూ తగ్గలేదు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు నా పరిచయం ద్వారా వెళ్లి కొంతకాలం వైద్యం పొందారు.మరణానికి పది రోజుల ముందు కూడా "మరలా నిమ్స్‌కి వెళ్తాను" అని చెప్పిన ఆయన జీవనాశయం ఎంతో గొప్పది. కానీ జీవితం ఎవరి కోసం ఆగదు. 19 ఏప్రిల్ 2026న శ్రీ చావా శ్రీహరి గారు ఈ లోకాన్ని విడిచిపెట్టారు.ఆయన మానవత్వం, కష్టపడే స్వభావం, పట్టుదల, నాయకత్వం, స్నేహబంధం, ఇవన్నీ ఎప్పటికీ మాకు ఆదర్శంగా నిలుస్తాయి. ఆయనతో గడిపిన క్షణాలు, పంచుకున్న అనుభవాలు నా హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.ఒక గొప్ప మనిషిని కోల్పోయిన బాధ ఉన్నా, ఆయన చూపిన మార్గం మాకు ఎప్పటికీ వెలుగుగా ఉంటుంది.
స్నేహితుడు తెలగమళ్ళ గోవిందు

# చిన్న వయసులోనే చైతన్యం

**ప్రతిభతో ముందంజలో గుండా సహస్ర**





**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 30,మీడియా టుడే.**
హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుండా సహస్ర చిన్న వయసులోనే తన చురుకుదనం, ఆలోచనా తీరు, ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకుంటోంది. శ్రీధర్, జ్యోతి దంపతుల కుమార్తె అయిన సహస్ర ప్రస్తుతం 1వ తరగతి చదువుతోంది. చదువుల్లో ప్రతిభ కనబరుస్తూనే ఆటపాటల్లోనూ ముందుండటం ఆమె ప్రత్యేకతగా నిలుస్తోంది.చిన్న వయసులోనే స్పష్టంగా మాట్లాడే సహస్ర, సమాజంపై అవగాహన కలిగి ఉండటం విశేషం. ముఖ్యంగా వేసవికాలంలో పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ, బయట తిరగకుండా ఇంటి వద్దే ఉండి తల్లిదండ్రులతో సమయం గడపాలని సూచిస్తోంది. అష్టాచమ్మ, పుంజితం, ఓనగుంటలు వంటి సాంప్రదాయ ఆటలను ప్రోత్సహిస్తూ, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని చెప్పడం ఆమె ఆలోచనల లోతును తెలియజేస్తోంది. సోషల్ మీడియా వేదికగా కూడా సహస్ర తన అభిప్రాయాలను పంచుకుంటూ, చిన్నారుల్లో మంచి అలవాట్లు పెంపొందించేలా సందేశాలు ఇస్తోంది. చదువుపై దృష్టి పెట్టడం, పెద్దలను గౌరవించడం, ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం వంటి విషయాలను తన స్నేహితులకు తెలియజేస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.సహస్ర కుటుంబానికి గ్రామంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. తాత సూరయ్య గతంలో ఉపసర్పంచ్‌గా పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయగా, తండ్రి శ్రీధర్ కూడా ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే వ్యక్తిగా పేరుపొందాడు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా స్పందిస్తూ, ప్రజలకు అండగా నిలుస్తున్న తండ్రి సేవా భావం సహస్రపై ప్రభావం చూపింది. అదే మార్గంలో ఆమె కూడా చిన్న వయసులోనే సమాజంపై అవగాహన పెంపొందించుకుంటూ ముందుకు సాగుతోంది .పెద్దలతో స్నేహపూర్వకంగా మాట్లాడటం, గ్రామస్తులను పలకరించడం, సమస్యలపై చర్చించడం వంటి లక్షణాలు సహస్రలో కనిపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. తన స్నేహితులకు మంచి సలహాలు ఇస్తూ, చదువుతో పాటు మంచి ప్రవర్తన కూడా అవసరమని చెప్పడం ఆమె ప్రత్యేకత.చిన్న వయసులోనే ఇంత బాధ్యతాయుతంగా ఆలోచిస్తూ, చదువులోనూ ముందంజలో ఉండటం సహస్రను ఇతర పిల్లలకు ఆదర్శంగా నిలబెడుతోంది. గ్రామస్తులు, స్థానిక నాయకులు కూడా ఈ చిన్నారి ప్రతిభను మెచ్చుకుంటూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుతుందని అభిప్రాయ పడుతున్నారు.తమ కూతురు చదువులో ముందుండి, ప్రతి విషయంలో చురుకుదనంతో రాణించడం తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. సరైన మార్గదర్శకత్వం, కుటుంబ విలువలు ఉంటే చిన్న వయసులోనే పిల్లలు ఎంత పెద్ద మార్పు తీసుకురాగలరో సహస్ర ఉదాహరణగా నిలుస్తోంది.



# కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 30, 2026:**
మే 1వ తేదీన జిల్లాలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో మే 1వ తేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న వేడుకలకు కార్మికులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు జిల్లాలోని మండలాలలో జరిగే వివిధ కార్యక్రమాలను ప్రజలు, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# హాలియా మున్సిపాలిటీలో పదవీ విరమణ అభినందన సభ హాలియా. నలగొండ జిల్లా

**ఏప్రిల్ 30 మీడియా టుడే**



పురపాలక సంఘం హాలియా లో వార్డ్ ఆఫీసర్ మరియు జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గాదె.వెంకట రామచంద్రరావు పదవి విరమణ కార్యక్రమం సాగర్ రోడ్డు లోని వైభవ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గౌరవ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ వార్డ్ ఆఫీసర్ మరియు జూనియర్ అసిస్టెంట్ గా తన బాధ్యతను అంకితభావంతో, నిజాయితీతో,క్రమశిక్షణతో పని చేశారు.ఆయన చేసిన సేవలు మన మున్సిపాలిటీకి ఆదర్శప్రాయంగా నిలిచాయి సహోద్యోగులతో మంచి సంబంధాలు కలిగి ఉండటం ప్రతి పనిని బాధ్యతగా తీసుకొని పూర్తి చేయడం ఆయన ప్రత్యేకత అని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ూా.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీ.వి.ఆర్.రావు సేవలు కేవలం పనికే పరిమితం కాలేదు. కొత్తవారికి సహాయం చేయడం వంటి లక్షణాలు ఆయన వ్యక్తిత్వాన్ని మరింత గొప్పగా నిలబెట్టాయి. వారి యొక్క శేష జీవితం కూడా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో 6 వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసురాజు,9 వ వార్డు కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు,2 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు నకిరేకంటి సైదులు,5 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్,8 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు మజార్ మొయినుద్దీన్,12 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్, కోఆప్షన్ సభ్యులు కొమ్మనబోయిన జయమ్మ అనుముల మండల ఎమ్మార్వో ఎంపీడీవో, హాలియా మున్సిపల్ సిబ్బంది, కుటుంబ సభ్యులు ,బంధు మిత్రులు పాల్గొన్నారు.

# నృసింహ జయంతి ప్రత్యేక పూజలు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఏప్రిల్ 30**



శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం నృసింహ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం, ఆలయ ఫౌండర్ ఽ చైర్మన్ మల్లాపూర్ లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో తులసి లక్ష పుష్పార్చన, సప్త హారతులు నిర్వహించారు. జంట నగరాలు పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు ఆలయం చేరుకొని స్వామివారిని దర్శించుకుని వారి మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం హరినామ స్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్త శ్రీహరి పాల్గొన్నారు.

# మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలలో పాల్గొని విజయవంతం చేయండి

**జయశంకర్ భూపాలపల్లి సహాయ కార్మిక అధికారి- శ్రీమతి వి వినోద**

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30**
:జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలు ఉదయం 11:00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కార్మిక శాఖ అధికారి శ్రీమతి వినోద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, ఉపాధి కల్పన, ఐటిఐ ప్రిన్సిపాల్, జిల్లా అధికారులు పాల్గొనవలసిందిగా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా మలబార్ గోల్డ్ ఉపకార వేతనాల పంపిణీ

**ఉప్పల్, ఏప్రిల్ 30 (మీడియా టుడే ప్రతినిధి):**




ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మలబార్ గోల్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ చేయబడినాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, అర్హులైన విద్యార్థులకు తన చేతుల మీదుగా ఉపకార వేతనాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలో మెరుగైన ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులకు ఇలాంటి ఉపకార వేతనాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, మలబార్ గోల్డ్ సంస్థ విద్యార్థుల భవిష్యత్తు కోసం అందిస్తున్న సహాయం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 103 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

## - జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్




**మణుగూరు ,ఏప్రిల్ 30(మీడియా టుడే):**
మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తిలో మరోసారి తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ఏప్రిల్ 2026 నెలలో లక్ష్యాన్ని మించి 103 శాతం ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. గురువారం జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ నెలలో 9 లక్షల 58 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 9 లక్షల 85 వేల 534 టన్నుల ఉత్పత్తి సాధించామని పేర్కొన్నారు. అదే విధంగా 10 లక్షల 01 వేల 51 టన్నుల బొగ్గు రవాణా చేశామని తెలిపారు.ఓవర్ బర్డెన్ తొలగింపు విషయంలో 12 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 10 లక్షల 83 వేల క్యూబిక్ మీటర్లు (90%) సాధించినట్లు వివరించారు.ఇక ఉద్యోగుల సంక్షేమం విషయంలోనూ పలు చెల్లింపులు జరిగాయని తెలిపారు. పదవీ విరమణ, మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించిన కేసుల్లో మొత్తం 10 కేసులు పరిష్కరించామని చెప్పారు. సీఎం పిఎఫ్ ఽ పెన్షన్, గ్రాట్యుటీ, జిఐఎస్, ఎఫ్బిఐఎస్, జెపిఏఐఎస్, రూ.25 లక్షల ఎల్ఎస్పి వంటి పథకాల ద్వారా లబ్ధి చేకూర్చినట్లు పేర్కొన్నారు.అదనంగా 72 కొత్త సిపిఆర్ ఎంఎస్ – ఎన్ఈ సభ్యత్వ కార్డులు జారీ చేయడం, ఐఐటి మెరిట్ స్కాలర్షిప్, కోవిడ్ ఎక్స్గ్రేషియా, కారుణ్య నియామకాల కింద 7 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే కేడర్, టైమ్ రేటెడ్, ఎస్ ఎల్ పి ప్రమోషన్ల ద్వారా ఉద్యోగుల పదోన్నతులు కల్పించామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం శ్రీనివాస చారి, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, రక్షణ అధికారి వెంకట రామారావు, ఏజిఎం (ఐఈడి)సిహెచ్. రాంబాబు, ప్రాజెక్ట్ అధికారి ఈసం శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్, డిజిఎం (సివిల్) శివప్రసాద్, డివై సిఎంఓ డా. జ్యోతిర్మయి, సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్, పర్యావరణ అధికారి శ్రీనివాస్ రావు, ఫైనాన్స్ మేనేజర్ రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 30, 2026:**
ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి, సంపుట, నగరం, బుయ్యారం గ్రామాలలో పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి అజయ్ పథకంతో పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నీల్వాయి గ్రామంలో నిర్వహించిన జనగణన శిక్షణ తరగతులకు హాజరై సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. జనగణన ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సుంపుటం గ్రామపంచాయతీని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు అటవీ శాఖ అధికారుల వల్ల నిలిచిపోయిన అంశంపై విచారణ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అటవీ శాఖ అధికారి (ఎఫ్ఆర్ఓ), తహసీల్దార్తో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నగరం గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని సందర్శించి, పెన్షన్ లబ్ధిదారులు, బి పి ఓ, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి గ్రామంలోని సంక్షేమ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించారు. బుయ్యారం గ్రామపంచాయతీని సందర్శించి ఎస్సి కాలనీలో పి.ఎం. అజయ్ పథకం క్రింద చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న



ప్రయోజనాల వివరాలు తెలుసుకున్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకుని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, రాయితీలు, ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పి.ఎం. అజయ్ పథకం కింద గుర్తించిన అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 30, 2026:**
వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల 1, తిమ్మాపూర్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని 30 పడకుల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ల్యాబ్, వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## నూతన కోఆప్షన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 30 :**
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టించాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల పరిధిలో గురువారం నిర్వహించిన నూతన కోఆప్షన్ సభ్యుల ఎంపిక అనంతరం.. మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి నూతనకో ఆప్షన్స్ సభ్యులు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమపై



నమ్మకంతో కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికకు సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఎంతో నమ్మకంతో ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

మీడియా టుడే
శుక్రవారం, మే 1, 2026

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి దశ ప్రవేశాలు కొనసాగింపు




**ఉప్పల్, ఏప్రిల్ 30 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దోస్త్ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. మొదటి దశ ప్రవేశాల కోసం విద్యార్థులు మే 7వ తేదీ లోపు dost.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. 12816 కోడ్ కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌ను ఎంపిక చేసుకోవాలని, బి.ఎస్సీ, బి.కాం, బి.ఏ కోర్సులతో పాటు ఆన్‌లైన్ పాఠ్య కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని దోస్త్ సమన్వయకర్త జె. విశ్వనాథ్ కుమార్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రవేశాల ప్రక్రియలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయం చేసేందుకు వేసవి సెలవుల్లో కూడా కళాశాల సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం దోస్త్ సహాయకులను 8985927019, సమన్వయకర్తను 8686939844, ప్రిన్సిపాల్‌ను 9440476739 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

# సైదులు కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన రఘు అన్న



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 30:** నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటా జగదీష్ అన్న సహకారంతో బిఆర్ఎస్ కార్యకర్తల అందరికీ అండగా ఉంటాను నియోజకవర్గ కార్యకర్తలందరికీ కలుపుకొని బిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడం నా లక్ష్యం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన ఇటీవల యాక్సిడెంట్లో చనిపోయినటువంటి తెలబాటి సైదులు కుటుంబాన్ని పరామర్శించిన పిల్లుట్ల రఘు అన్న. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం పదివేల రూపాయల అందించడం జరిగింది. ఇప్పటివరకు హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అన్న అంటే పలుకుతూ ప్రతి ఒక్కరికి అండగా ఉన్నాను ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం నాకు చాలా సంతోషంగా ఉంది అయిన నా సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నడుస్తూనే ఉంటాయి ఆపదన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటాను. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం సర్పంచ్ బొల్లెపల్లి రామనాథన్ గౌడ్ ,మరియు పోలంపల్లి ఆనంద్ బాబు, మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు..

# పదవి విరమణ చేసిన పంతులు శివశంకర్‌కు ఘన సన్మానం

**దీర్ఘకాల సేవలకు గౌరవం... శివశంకర్‌కు ఘన వీడ్కోలు**

**శ్రీ భద్ర కాళీ సమేత వీరభద్రస్వామి దేవస్థానం తరపున సత్కారం**

**- సహచరుల అభినందనలు**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే, ఏప్రిల్ 30**
శ్రీ భద్ర కాళీ సమేత వీరభద్రస్వామి ఆలయాములో గత దీర్ఘకాలం సేవలందించిన పరిచరక శివశంకర్ పదవి విరమణ సందర్భంగా దేవస్థానం తరపున ఘనంగా సన్మానించారు. ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాలువా, పూలమాలలతో ఆయనను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. శివశంకర్ సేవలను గుర్తుచేసుకుంటూ సహచరులు ఆయన విధేయత, కర్తవ్యనిరతిని కొనియాడారు. ఆలయ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, శ్రీ భద్ర కాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, అర్చకులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధి కూలీలకు చల్లని ఊరట మజ్జిగ పంపిణీ



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 30:** ఈరోజు గరిడేపల్లి మండలం కోదండ రామాపురం గ్రామంలో గ్రామానికి చెందిన ఒగ్గు వెంకన్న (4 వార్డు మెంబెర్) సహకారంతో సర్పంచ్ మచ్చ ముత్తమ్మ( మురళి), వైస్ సర్పంచ్ వెన్న శ్రీనివాస్ రెడ్డి ఏపీఓ రాయికింది సురేష్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ మచ్చ సుధాకర్ ఉపాధి హామీ కూలీలకి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ ఎండ తీవ్రతని గుర్తించి మజ్జిగ పంపిణీ చేయడం వలన కూలీలకు ఎంతో ఉపశమనం ఇస్తుందన్నారు. యువత ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనటం చాలా సంతోషముగా ఉన్నది అని చెపుతూ కూలీలకు మజ్జిగ ఏర్పాటు చేసినందుకు ఒగ్గు వెంకన్నను అభినందించడం జరిగింది అదేవిధముగా కూలీలు పనికి వచ్చేటప్పుడు నెత్తికి టవల్తో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి నలబోలు, మేటు మంద అశోక్, తుంగతుర్తి రాఘవేంద్ర , ఉపాధిహామి కూలీలు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్‌లో రూ.5.60 లక్షల ప్రైవేట్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ



**ఉప్పల్, ఏప్రిల్ 30 (మీడియా టుడే ప్రతినిధి):**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు మొత్తం రూ. 5,60,000 విలువైన ప్రైవేట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మలబార్ జ్యువెలరీ సంస్థ ఆధ్వర్యంలో రూ. 2,60,000ను ఇండస్ట్రీస్ & ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అలాగే గుంటూరుకు చెందిన సమర్థన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రూ. 3,00,000 ఆర్థిక సహాయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ చేతుల మీదుగా అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రైవేట్ స్కాలర్‌షిప్‌ల కన్వీనర్ డాక్టర్ జి. తిరుపతయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం సహకరిస్తున్న సమర్థన్ సంస్థకు, అలాగే సీఎస్ఆర్ నిధుల ద్వారా సహాయం అందించిన మలబార్ జ్యువెలరీ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ, మొదటి మరియు రెండవ సెమిస్టర్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెరిటోరియస్ విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ స్కాలర్‌షిప్‌ల సాధనకు కృషి చేసిన డాక్టర్ తిరుపతయ్యను, అలాగే కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ఎల్‌డీసీ సూర్య దీప్త రెడ్డిని ప్రిన్సిపాల్ అభినందించారు. ప్రతి సంవత్సరం వివిధ స్వచ్ఛంద సంస్థలు కళాశాల విద్యార్థులకు ప్రైవేట్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నాయని, గత సంవత్సరం రూ. 3 లక్షలు, ఈ సంవత్సరం రూ. 5.60 లక్షలు అందాయని తెలిపారు. అదేవిధంగా విప్రో స్కాలర్‌షిప్‌లు కూడా త్వరలో విద్యార్థుల ఖాతాల్లో జమ కానున్నాయని డాక్టర్ తిరుపతయ్య వెల్లడించారు విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్తులో మరిన్ని స్కాలర్‌షిప్‌లు పొందే అవకాశాలు ఉంటాయని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో ఉచిత విద్యతో పాటు స్కాలర్‌షిప్‌ల రూపంలో ఆర్థిక సహాయం కూడా లభిస్తుందని, పీహెచ్‌డీ, నెట్ అర్హతలు కలిగిన అధ్యాపకులు నాణ్యమైన విద్యను అందిస్తు న్నారని వివరించారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల విద్యార్థులను కూడా ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పొందేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జల్ల విశ్వనాథ కుమార్, డాక్టర్ యమున, విజయ్ కుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్ ను జూన్ 2న ప్రకటించండి

**టీజేఎంయూ నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి**






**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 30,మీడియా టుడే.**
ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం అయినటువంటి ఆర్టీసీ ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్ ను తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం ఐన జూన్ 2న ప్రకటించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ( టీజేఎంయూ) నర్సంపేట డిపో వ్యవస్థాపక సెక్రటరీ గొలనకొండ వేణు గురువారం విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం ఇటీవల ఆత్మ బలిదానం చేసుకున్న నర్సంపేట డిపో డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ మరణాంతరం రెండు జేఏసీ నాయకులు ప్రభుత్వంతో జరిగిన చర్చలలో విలీనంతో పాటు 2021 పీఆర్సీ మరియు పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని ఒప్పుకొని చారిత్రక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గార్లకు వేణు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్. వేణు మాట్లాడుతూ.... ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం సుదీర్ఘంగా పోరాటం చేసిన యావత్ ఆర్టీసీ కార్మికులు ముందుగా విలీనాన్నే కోరుకుంటున్నారు తప్పా, యూనియన్ ఎన్నికలు కాదని ఆయన అన్నారు. కావున తెలంగాణ ప్రభుత్వం మొదట ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్ కు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి జూన్ 2న ప్రకటన చేయాలని వేణు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కానీ విలీన కమిటీలో యూనియన్ లు ఉండాలన్న నిర్ణయం కూడా మంచిదే.. కానీ విలీన కమిటీల చేరడానికి యూనియన్ ఎలక్షన్ లో గెలిచిన సంఘమే కమిటీలో ఉంటుందని అనడం సరైనది కాదని, ఇది కాలయాపన వ్యవహారం మాత్రమే అని ఆయన అన్నారు. రెండు జేఏసీలుగా ఎలా మంత్రుల కమిటీలో చర్చలు చేశారో అలాగే ఇప్పుడు కూడా విలీనా కమిటీలో రెండు జేఏసీల నుండి ఇద్దరేసి యూనియన్ నాయకులను కమిటీలో చేర్చుకుంటే సరిపోతుందని వేణు అభిప్రాయపడ్డాడు. ఈ నెల రోజుల వ్యవధిలో అధ్యయనం చేసి కమిటీకి విలీన నివేదిక ఇచ్చేసి జూన్ 2న ప్రకటిస్తే యావత్తు ఆర్టీసీ కార్మికులందరూ హర్షం వ్యక్తం చేస్తారని వేణు అన్నారు. కానీ ప్రస్తుతం గుర్తింపు సంఘం మాత్రమే విలీన కమిటీలో ఉండాలని చేసే ప్రయత్నాలు సరైనది కాదని, నోటీస్ ఇచ్చిన జేఏసీ నాయకులు ఇప్పుడు విలీన కమిటీలో ప్రాతినిధ్యం అంశాన్ని ముందుకు తెచ్చిన తీరు పరిశీలిస్తే, విలీన ప్రక్రియ కంటే ఎన్నికలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వాస్తవానికి విలీనం పూర్తయ్యాక యూనియన్ల స్థానంలో అసోసియేషన్లు మాత్రమే ఉండే అవకాశం ఉన్నప్పుడు ఈ దశలో యూనియన్ నాయకులు ఎన్నికలకు పట్టుబడడం అవసరమా అనే ప్రశ్న కూడా తలెత్తుతుందని వేణు అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం అవసరమైంది ఎన్నికలు కాదు విలీనం. విలీనాన్ని వేగవంతంగా పూర్తి చేయడం, అనవసర ఎన్నికల ప్రక్రియ ద్వారా కాలయాపన చేయడం కార్మికులకు నష్టం కలిగించే అంశం అని వేణు అన్నారు. విలీన కమిటీ వెంటనే ఏర్పడి తక్షణమే తన నివేదికను సమర్పించి, వేగంగా వెళ్లి ప్రక్రియ పూర్తి చేయాలని వేణు సూచించారు. ఆర్టీసీ ప్రభుత్వ విలీనానికి ఎన్నికలను లింకు చేయడం అనేది కార్మిక ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలు, యూనియన్ బలోపేతం మరియు కాలయాపనకు దారితీసే చర్యగా కనిపిస్తుందని, ఇది సమంజసం కాదని వేణు అన్నారు. కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వేల మంది కార్మికులు విలీన ప్రయోజనాలు పొందే విధంగా, ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం బలిదానం చేసుకున్న నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆకాంక్ష నెరవేరుతుందని వేణు అన్నారు. కావున విలీనం అపాయింటెడ్ డేట్ ను రాష్ట్రం సిద్ధించిన రోజు జూన్ 2న ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేణు విజ్ఞప్తి చేశారు. 38 వేల మంది ఆర్టీసీ కార్మికుల కోసం అసువులు బాసిన శంకర్ గౌడ్ విగ్రహాన్ని నర్సంపేట డిపోలో ఏర్పాటు చేయాలని, అదే విధంగా నర్సంపేట బస్టాండుకు “శంకర్ గౌడ్ ప్రయాణ ప్రాంగణం” అని నామకరణం చేసి పెట్టాలని గొలనకొండ వేణు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి

**ఫిన్లాండ్ విద్యా వ్యవస్థ అధ్యయనం గొప్ప అనుభవం.**

**విద్యాశాఖ రాష్ట్రస్థాయి వీసీలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు.**




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (ఏప్రిల్ 30)**
అక్షరాస్యత పరంగా వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే విద్య వారోత్సవాలు తదితర అంశాలపై గురువారం హైదరాబాదు నుంచి విద్యాశాఖరాష్ట్ర కార్యదర్శి యోగితా రానా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026-2027 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 2700 ప్రభుత్వ పాఠశాలలలోప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ మరుగుదొడ్లు తదితర సౌకర్యం లేని పాఠశాలలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఇంటర్ పదో తరగతిలో ఫెయిల్ అయిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వ హించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11వ తేదీ నుంచి వారో త్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులతో శంకుస్థాపనలు చేయించాలన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులను ప్రజా ప్రతినిధులను అధికారులను భాగస్వాములు చేస్తూ విద్యా శిబిరాలు వర్క్ షాప్ లు బడిబాట తదితర కార్య క్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే ఫిన్లాండ్ దేశంలో విద్యా వ్యవస్థను అధ్యయనం చేసేందుకు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యాశాఖ అధికారుల బృందాన్ని అక్కడికి పంపించినట్లు చెప్పారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళు న్నామన్నారు. విద్యాశాఖ అధికారులతో కలిసి ఇటీవల తాను ఫిన్లాండ్ వెళ్లిన అనుభవాలను కలెక్టర్ తెలియజేశారు. ఫిన్లాండ్ దేశంలో ఐదు రోజులపాటు వివిధ విద్యాసంస్థలను సందర్శించామన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగేలా తరగతి గదులతో పాటు ఆవరణలోని అడుగడుగునా విద్యకు సంబంధించిన అంశాలను ప్రదర్శిస్తు న్నారన్నారు. తొమ్మిదో తరగతి తర్వాత ఎవరైనా సరే వృత్తి విద్యా కోర్సులు అభ్యసించేందుకు అక్కడ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రతి తరగతి గదిలో సంబంధిత సబ్జెక్టుకు సంబంధించిన ఒక టీచర్ తో పాటు మరో ఇద్దరు సహాయ ఉపాధ్యాయులు కూడా బోధన చేయడం చూశామన్నారు. తరగతి గదితో పాటు మైదానంలో విద్యాసంస్థకు సంబంధించిన అన్ని విభాగాల్లో గోడ గడియారాలు ఉండడంతో చాలా చోట్ల బెల్ కు ప్రాధాన్యత ఉండదన్నారు. అంటే విద్యార్థులు తమ టైం టేబుల్ అనుసరించి క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తున్నారన్నారు. డిజిటల్ లెర్నింగ్ లో భాగంగా అక్కడ ఏడవ తరగతి నుంచి విద్యార్థులకు లాప్టాప్ లను అందిస్తున్నారన్నారు. విద్యార్థులు తమ మాతృభాష ఫినిష్ తో పాటు జర్మన్ ఆంగ్ల భాషలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రాజెక్ట్ వర్కతో పాటు లెసన్ ప్లాన్లను పక్కాగా అనుసరిస్తూ అక్కడి విద్యార్థులకు ఉత్తమమైన విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. ఫిన్లాండ్ దేశంలో అను సరిస్తున్న విద్యా వ్యవస్థను స్ఫూర్తిగా తీసుకుని జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఇఓ విజయలక్ష్మి సెక్టోరియల్ అధికారి మైఖేల్ టిజి ఈడబ్ల్యూఐడిసి ఏఈలు మోహన్ రెడ్డి ఆజాం తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

శుక్రవారం, మే 1, 2026

## చిన్నంబావి మండల కేంద్రంలో ఇంధన దెబ్బకు కూరగాయల రేట్లు ఎగిసిపోతున్నాయి



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 30**

చిన్నంబావి మండలంలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్ర ప్రభావం చూపుతోంది. వారం రోజుల్లోనే కూరగాయల ధరలు భారీగా పెరగడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. రవాణా సమస్యల వల్ల మార్కెట్‌కు సరుకు సమయానికి చేరకపోవడంతో కూరగాయల రేట్లు అమాంతం ఎగబాకాయి .ఇంధన కొరత కారణంగా మధ్యలోనే వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో సరుకు తరలింపులో అంతరాయం ఏర్పడి,కూరగాయలు పాడైపోతున్న పరిస్థితి నెలకొంది. రైతులు,వ్యాపారులు ఇద్దరూ నష్టపోతుండగా, వినియోగదారులపై భారం మరింత పెరిగింది.ఈ పరిస్థితి కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించింది. చిన్నంబావి మండలంలోని గ్రామాల్లో కూడా ఇదే దుస్థితి కనిపిస్తోంది. సరుకు రవాణా కష్టాల వల్ల మార్కెట్లలో సరఫరా తగ్గిపోవడంతో ధరలు మరింత పెరుగుతున్నాయి.ధరల పెరుగుదలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ అవసరాలకే అధిక ఖర్చు అవుతుండటంతో కుటుంబ బడ్జెట్‌లు దెబ్బతింటున్నాయి. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇంధన సరఫరాను సక్రమంగా నిర్వహించి,ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

## బ్రాహ్మణ సంఘం సమస్యలపై సీఎస్ రామకృష్ణ రావుకు వినతి



**నారాయణఖేడ్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావును జిల్లా బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయణఖేడ్‌లో జరిగిన బంధువుల వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయనను సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి వినోద్ పటేల్, నారాయణఖేడ్ మండల అధ్యక్షులు భక్షి రవీంద్ర రావు, కోశాధికారి చంద్రకాంత్, ఉపాధ్యక్షులు సురేష్ రావు దేశముఖ్, కల్హేర్ మండల జిల్లా ఈసీ సభ్యులు వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.బ్రాహ్మణ పరిషత్‌కు సంబంధించిన పలు సమస్యలను సీఎస్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## బెక్కెం గ్రామంలో ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనే యులు సందర్శించారు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 30**

చిన్నంబావి మండలము బేక్కెం గ్రామములో ఉపాధి పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏం.ఆంజనేయులు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలను తమ సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.గ్రామంలో గత నాలుగు వారాల నుంచి ఉపాధి పనులు చేస్తున్నా, నేటికి కూడా కూలీ డబ్బులు రాలేదని పని ప్రదేశంలో మంచినీళ్ల సౌకర్యం కల్పించలేదని, కంటి ఫోటో మూలంగా అదనంగా రెండు గంటలు పని ప్రదేశంలో ఉండవలసి వస్తుందని,కూలీలకు రాకపోకలకు ఎలాంటి వాహన సౌకర్యాలు లేవని, ప్రస్తుతం ఉపాధి కూలీకి 300 అయినా,పెరిగినధరలకు ఏ నిత్యవసర వస్తువు కూడా రావటం లేదని / సరిపోవడం లేదని,వ్యవసాయంలో యంత్రాల మూలంగా మరియు కలుపు నివారణ మందు మూలంగా కూలీలకు సంవత్సరం పొడుగునా పనులు దొరకడం లేదని, కాబట్టి, ఉపాధి కూలీలకు తక్షణమే పనిచేసిన రోజుల డబ్బులను విడుదల చేయాలని, 300 నుంచి 800 రూపాయలకు కూలి పెంచాలని,వందరోజుల పని నుంచి 200 రోజుల పని దినాలకు పెంచాలని,ఉపాధి పని ప్రదేశానికి రాకపోకలకు ప్రభుత్వమే వాహన సౌకర్యం కల్పించాలని,నీడనిచ్చే టెంట్లు, మంచినీరు సౌకర్యం కల్పించాలని,కంటి ఫోటో సిస్టాన్ని రద్దు చేయాలని మరియు తదితర డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# టాప్ యావరేజ్‌తో శ్రీచైతన్య బ్రాంచ్-3 సరికొత్త రికార్డు

**- ఉమ్మడి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన పాఠశాల - విద్యార్థుల అద్భుత ప్రదర్శన**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 ( మీడియా టుడే ప్రతినిధి)**

తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో మహబూబ్‌నగర్‌లోని శ్రీచైతన్య స్కూల్ బ్రాంచ్–3 విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు. కేవలం వ్యక్తిగత టాప్ ర్యాంకులకే పరిమితం కాకుండా, పాఠశాల మొత్తం సగటు మార్కుల్లోనూ అగ్రస్థానంలో నిలిచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అత్యుత్తమ యావరేజ్ సాధించిన ఏకైక పాఠశాలగా సరికొత్త రికార్డు సృష్టించింది. బి. వరుణ్ తేజ్ గౌడ్ 592 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచారు

**నలుగురు విద్యార్థులు -- 589 మార్కులు సాధించారు**

పాఠశాల సగటు -- 558 మార్కులు (ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమం), ఈ పరీక్షలకు హాజరైన మొత్తం 125 మంది విద్యార్థుల్లో 109 మంది 500కి పైగా మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఈ ఘన విజయంపై పాఠశాల ఏజీఎం భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మనోహర్, ఇన్‌చార్జ్ ఎం. శంకర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా టాపర్‌గా నిలిచిన వరుణ్ తేజ్ గౌడ్‌తో పాటు ఇతర ప్రతిభావంతులైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మిఠాయిలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మనోహర్ మాట్లాడుతూ, "కొద్ది మంది విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరూ మెరుగైన మార్కులు సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన నిర్వహించాం. అందుకే మా బ్రాంచ్ యావరేజ్ 558గా నిలిచింది. ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ సగటు సాధించడం మాకు గర్వకారణం" అని తెలిపారు.శ్రీచైతన్య విద్యార్థులు సాధించిన ఈఅద్భుత ఫలితాలపై జిల్లా వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.

# నర్సంపేటలో దత్తతపై అవగాహన

**- చట్టబద్ధ మార్గాలపైనే ప్రాధాన్యం**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 30,మీడియా టుడే.**

నర్సంపేట పట్టణంలో చైల్డ్ సేఫ్టీ వీక్ సందర్భంగా దత్తత (అడాప్షన్) మరియు ఫాస్టర్ కేర్‌పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా జరిగే దత్తతలు, బాలల అక్రమ రవాణా, అమ్మకం వంటి ఘటనలను పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇటువంటి అనుమానాస్పద ఘటనలు ఎక్కడైనా గమనించినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.దత్తత ప్రక్రియను తప్పనిసరిగా చట్టబద్ధ మార్గాల్లోనే చేపట్టాలని, అధికారిక అనుమతులు లేకుండా పిల్లలను దత్తత తీసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఫాస్టర్ కేర్ ద్వారా అనాథ, నిరాధార పిల్లలకు తాత్కాలిక సంరక్షణ అందించడం కూడా సమాజంలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.పిల్లల భవిష్యత్తు సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వంతో పాటు సమాజం కూడా చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాలల హక్కుల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత అవసరమని వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌ఓ విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ సాంబాశివరావు, డీడబ్ల్యూఓ రాజమణి, ఆర్‌డీఓ ఉమారాణి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డీసీపీఓ ఉమా, ఏహెచ్‌టీయూ ఇన్స్పెక్టర్ శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.


# హైదరాబాద్‌లో భట్రాజు సంఘం ఎన్నికలపై వివాదం

**రద్దు చేయాలని డిమాండ్ - కోరం లేకుండా ఎన్నికలు? సంఘంలో ఉద్రిక్తతలు తీవ్రం**

**బాహ్య వ్యక్తి అధ్యక్షుడిగా ఎంపికపై అభ్యంతరాలు**

**సభ్యులకు సమాచారం లేకుండా ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు**





e elections conducted on Sunday, March 22, 2026. We wis
owing discrepancies to your immediate attention:

of Quorum and Participation: There are approximately
s residing within this district, yet the election was conducted
3 members.

er Grievances: Significant opposition has been expressed
ers who were not properly informed about the election proceedi

bility of Elected Official: The individual elected as Presi
rani Narendra Raju, belongs to the Medchal-Malkajgiri di
han Hyderabad District-1, leading to further internal conflict.

ns of Bylaws: It has been observed that elections across va
were conducted without proper membership registr
established bylaws and resulting in the appointme
als who do not reside in their respective districts.

e issues, we formally request that the results of the March

**ఉప్పల్, ఏప్రిల్ 30 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం హైదరాబాద్ జిల్లా-1 శాఖలో ఇటీవల నిర్వహించిన ఎన్నికలు వివాదాస్పదంగా మారాయి. మార్చి 22, 2026న జరిగిన ఈ ఎన్నికలను తక్షణమే రద్దు చేయాలని ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ జిల్లా రిజిస్ట్రార్ మరియు హామీల కార్యాలయానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.సంఘ ప్రతినిధుల ప్రకారం, ఈ ఎన్నికలు సరైన కోరం లేకుండా నిర్వహించబడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో సుమారు 120 కుటుంబాలు ఉన్నప్పటికీ, కేవలం 28 మంది సభ్యులతోనే ఎన్నికలు జరపడం తీవ్ర విమర్శలకు దారితీసింది. పలువురు సభ్యులు ఎన్నికల ప్రక్రియ గురించి ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు.అదనంగా, అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వాసి కావడం, హైదరాబాద్ జిల్లా-1కు చెందిన వారు కాకపోవడం పై కూడా కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. సంఘ ఉపనిబంధనలను ఉల్లంఘిస్తూ సరైన సభ్యత్వ నమోదు లేకుండానే ఎన్నికలు నిర్వహించారని, స్థానికేతర వ్యక్తులకు బాధ్యతలు అప్పగించారని ఆరోపించారు.ఈ నేపథ్యంలో, మార్చి 22న జరిగిన ఎన్నికల ఫలితాలను రద్దు చేసి, అర్హులైన సభ్యులందరికీ నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కమిటీ కోరింది. అలాగే అధికారిక పర్యవేక్షణలో పారదర్శకంగా తిరిగి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసింది.ఈ అంశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, కొత్త ఎన్నికల తేదీని ప్రకటించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కమిటీ విజ్ఞప్తి చేసింది.

# మక్క రైతులకు న్యాయం ఎప్పుడు

**కొనుగోళ్లలో ఆలస్యం తీవ్రం**

**మక్కజొన్న కొనుగోళ్లలో అవ్యవస్థలు - రైతులు తీవ్ర ఇబ్బందుల్లో**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 30,మీడియా టుడే.**

నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గ్రామంలోని హాకా గోదాంను మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను పరిశీలించి, మక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో నెలకొన్న సమస్యలపై స్పందించారు.మాట్లాడుతూ, మక్కజొన్న రైతులు ప్రస్తుతం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గోదాముల నిల్వ సామర్థ్యం గురించి స్పష్టత లేకుండానే వాహనాలను పంపించడం వల్ల రోజుల తరబడి వాహనాలు క్యూలో నిలుస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్, హాకా, సివిల్ సప్లై, రెవెన్యూ, మార్కెట్, పోలీస్ శాఖల మధ్య సమన్వయం లోపించిందని విమర్శించారు.మక్కల దిగుబడి, కొనుగోలు ప్రక్రియ, గోదాముల సామర్థ్యం వంటి అంశాలపై సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ, పంట మొత్తాన్ని కొనుగోలు చేయడంలో విఫలమైందని, దాంతో రైతులు దళారులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.గన్ని సంచులు, సుతిలి దారం, రవాణా ఖర్చులు రైతులపైనే మోపడం వల్ల భారం పెరిగిందని పేర్కొన్నారు. గత 40 రోజులుగా రైతులు తీవ్ర ఎండలో మార్కెట్లు, రహదారులపై పంట నిల్వ చేసి కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు 20 శాతం కూడా మక్కలు కొనుగోలు కాలేదని తెలిపారు.కొనుగోలు చేసిన పంటకు చెల్లింపులు కూడా ఆలస్యమవుతున్నాయని, రైతులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. గతంలో తన పదవీకాలంలో నియోజకవర్గంలో విస్తృతంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వేగంగా కొనుగోళ్లు జరిపినట్లు గుర్తు చేశారు.ప్రస్తుతం నర్సంపేట నియోజకవర్గంలో విస్తృతంగా పంట పండుతున్నప్పటికీ, తగిన సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల సమస్యలు మరింత పెరిగాయని అన్నారు. గోదాముల నిర్మాణం, నిల్వ సామర్థ్యం వంటి సౌకర్యాలు ఉన్నప్పటికీ, వాటిని సమర్థవంతంగా వినియోగించడంలో లోపం ఉన్నట్లు పేర్కొన్నారు.పంట కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఎసిబి వలలో మున్సిపల్ బిల్ కలెక్టర్ రూ.35 వేల డిమాండ్

### 15 వేలతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ నిఖిల్ రెడ్డి

### సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో సోదాలు -- కలకలం



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే,ఏప్రిల్ 30**
ప్రాపర్టీ టాక్స్ తగ్గిస్తానంటూ లంచం డిమాండ్ చేసిన బిల్ కలెక్టర్ ఎసిబి అధికారుల వలలో చిక్కిన ఘటన సదాశివపేటలో సంచలనం రేపింది.సమాచారం ప్రకారం మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న బిల్ కలెక్టర్ నిఖిల్ రెడ్డి ప్రాపర్టీ టాక్స్ తగ్గించేందుకు రూ.35 వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఇప్పటికే బాధితుడి నుంచి రూ.20 వేలు తీసుకున్న అతను, మిగతా మొత్తం కూడా ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.దీంతో బాధితుడు ఎసిబిని ఆశ్రయించగా, అధికారులు పన్నిన ఉచ్చులో నిఖిల్ రెడ్డి ఇవాళ రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.ఈ ఘటనతో మున్సిపల్ కార్యాలయంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఎసిబి అధికారులు కార్యాలయంలో సోదాలు నిర్వహించి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎక్కడైనా ప్రభుత్వ ఆఫీస్ లలో ఎవరైనా లంచం కోరితే వెంటనే ఎసిబిని సంప్రదించాలని 9440446106 అధికారులు సూచించారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

### సీఎస్‌ను కోరిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ఏప్రిల్ 30**
వెనుకబడిన ప్రాంతంగా ఉన్న నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును కోరారు.గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్‌లో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన సీఎస్‌ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, నారాయణఖేడ్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, రహదారులు, తాగునీరు, విద్య, ఆరోగ్య రంగాల్లో పురోగతికి ప్రత్యేక నిధులు అవసరమని సీఎస్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాహారతి, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ అన్నారం సరస్వతి బ్యారేజీలను ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 :**
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ –అన్నారం సరస్వతిబ్యారేజీలను గురువారం ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మేడిగడ్డ లో కొనసాగుతున్న బోర్ హోల్స్ పనుల పురోగతిని అధికారులను అడిగితెలుసుకున్నారు .మేడిగడ్డ,అన్నారం ప్రాజెక్ట్ ల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది కోసం గతంలో సీఆర్పీఎఫ్ పోలీసులు ఉపయోగించిన షెడ్లను పరిశీలించి సిబ్బంది ఉండేందుకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. అనంతరం అన్నారంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద అదనపు సిబ్బంది వసతి కొరకు గదులను పరిశీలించారు.అన్నారం ప్రాజెక్ట్ అప్ స్ట్రీమ్ ను పరిశీలించి బోర్ హోల్స్ పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రాజెక్టులో సాంకేతిక పరిశీలన పనులను శుక్రవారం నుంచిప్రారంభించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక పరీక్షలను దశల వారీగా చేపట్టాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పరిశీలన పనుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు.డ్రిల్లింగ్ పనులు చేపట్టేటప్పుడు గట్టి శిలా పొర వచ్చేంతవరకు కొనసాగించాలని సూచించారు. ప్రాజెక్టులో వివిధ దశల్లో సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తూ పనుల నాణ్యతను నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ సరఫరాను నిరంతరం అందుబాటులో ఉంచాలని, ప్రతిరోజు ఇరిగేషన్ అధికారులు పనులను సమగ్రంగా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సి రమేష్ కుమార్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఈఈలు తిరుపతిరావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 30, 2026:**
ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెర్ప్ సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ భారతి లతో కలిసి హాజరై స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను విస్తరించాలని తెలిపారు. పెట్రోల్ బంకులు, డెయిరీలు, సోలార్ పవర్ ప్లాంట్లు, స్టిచింగ్, ప్లంబింగ్ వంటి రంగాల్లో మహిళలు ముందుకు రావాలని తెలిపారు. మహిళల సామర్థ్యాభివృద్ధి కోసం ప్రభుత్వం 100 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, సహాయక సంఘాల మహిళలు ఇందులో పాల్గొని సర్టిఫికెట్ పొందిన అనంతరం వారి నైపుణ్యాల ఆధారంగా ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి సహాయక సంఘాలు తమ కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన మహిళా శక్తి భవన్‌ను శిక్షణ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని, ప్యాడీ కమిషన్‌లో సుమారు 65 శాతం స్వయం సహాయక సంఘాలకు చేరిందని తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి, వచ్చే పంట సీజన్‌కు అవసరమైన విత్తనాల ఎంపికలో స్వయం సహాయక సంఘాల సభ్యులు భాగస్వామ్యం కావాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిలో ఉందని, జిల్లా సమాఖ్య సభ్యులు ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. మెషిన్, సెంట్రింగ్, సిమెంట్ ఇటుక యూనిట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యూనిట్ల స్థాపనకు ఇందిరా మహిళా శక్తి పథకం, పి ఎం ఎఫ్ ఎం ఈ ద్వారా ఆర్థిక సహాయం, శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సత్కారం

### 40 ఏళ్ల కు పైగా అధికారుల అనుభవం అమూల్యం - జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్30(మీడియా టుడే):**
జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఆరుగురు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో దీర్ఘకాలంగా సేవలందించిన ఐదుగురు ఏఎస్ఐలు, ఒక హెడ్ కానిస్టేబుల్‌ను కాన్ఫరెన్స్ హాల్‌లో శాలువాలు, పూలమాలలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు.పదవీ విరమణ పొందిన వారిలో కొమరారం ఏఎస్ఐ బి. తాతారావు, డిఏఆర్ ఏఎస్ఐ టి. వెంకట్రావు, అశ్వారావుపేట ఏఎస్ఐ టి. వెంకట సుబ్బారావు, ఇల్లందు ఏఎస్ఐ అబ్దుల్ ఘని, డిఏఆర్ ఏఆర్ ఎస్ఐ కొరసా నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీరామ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, పోలీస్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ మల్లయ్య స్వామి మాట్లాడుతూ, సేవా విరమణ అనంతరం కుటుంబంతో ఆనందంగా గడపాలని సూచించారు. పోలీస్ శాఖలో సుమారు 40 ఏళ్లకు పైగా సేవలందించిన ఈ అధికారుల అనుభవం అమూల్యమని పేర్కొన్నారు. వారి క్రమశిక్షణ, సేవా భావం కొత్తగా చేరిన సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.పదవీ విరమణ పొందిన అధికారులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి యోగా, వ్యాయామం, ధ్యానం వంటి అలవాట్లను కొనసాగించాలని సూచించారు. పోలీస్ శాఖతో అనుబంధాన్ని కొనసాగిస్తూ, అవసరమైతే తమ అనుభవాన్ని పంచుకోవాలని కోరారు. కార్యక్రమం అనంతరం అధికారులు తమ సేవా కాలంలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగంగా స్పందించారు.

# వరి కోతలో నాణ్యతకు ప్రాధాన్యం

### హార్వెస్టర్ యజమానులకు అవగాహన కార్యక్రమం



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 30,మీడియా టుడే.**
ఖానాపూర్ మండలం తాసిల్దార్ కార్యాల యంలో వరి కోత యంత్రాల యజమానులు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ వరి కోత సమయంలో పాటించవలసిన ప్రభుత్వ నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు మరియు FAQ (Fair Average Quality) కు అనుగుణంగా ధాన్యం ఉత్పత్తి చేసే విధానాలపై వివరించారు.ఈ సమావేశానికి నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వరి కోతలు నిర్వహించడం హార్వెస్టర్ యజమానుల బాధ్యత అని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలంటే, యంత్రాల యజమానులు ప్రభుత్వం సూచించిన విధానాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.తాసిల్దార్ మాట్లాడుతూ, పూర్తిగా పక్వానికి వచ్చిన వరి పొలాలను మాత్రమే కోతకు ఎంపిక చేయాలని సూచించారు. కోత సమయంలో హార్వెస్టర్ యంత్రంలోని బ్లోయర్ ఫ్యాను వేగం 18 నుండి 20 ఆర్‌పీఎం మధ్య ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ విధంగా కోత చేపట్టినట్లయితే తాలు లేకుండా నాణ్యమైన వరి ధాన్యం లభిస్తుందని, తద్వారా రైతులకు ఎలాంటి నష్టం ఉండదని, మిల్లర్ల ఒత్తిడి కూడా తగ్గుతుందని వివరించారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ ఇప్పటికే గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. హార్వెస్టర్ యజమానులు కూడా రైతులకు సరైన సూచనలు ఇచ్చి, ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం ఉత్పత్తి చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఎడ్ల బిక్షం రెడ్డి, పిఎసిఎస్ ఖానాపూర్ సీఈవో ఆంజనేయులు, మండల హార్వెస్టర్ యజమానులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి

### రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 30, 2026:**
ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలనీ రాష్ట విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతుల కల్పన, అకడమిక్ ప్యానెల్ విజిట్, ప్రీ ప్రైమరీ పాఠశాలలో వసతుల కల్పన, అధార్/అపార్ పురోగతి, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణ పురోగతి, కస్తూరిబా గాంధి, ఆదర్శ పాఠశాలల ఎస్ ఎస్ సి, ఇంటర్ తప్పిన విద్యార్థులకు శిక్షణ, ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ఇతర పూర్తి సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో ఫలితాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని, గత ఫలితాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఆధార్/అపార్ నమోదు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులలో 10వ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలలో అనుత్తీర్ణులైన వారికి సరైన శిక్షణ అందించే



విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా విద్యాశాఖ వారోత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సదుపాయాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, వారోత్సవాలలో భాగంగా పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా**



**మర్కుక్ ఏప్రిల్ 29 (మీడియా టుడే)**

కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించాలని వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా అన్నారు. మర్కుక్ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతాండ కనకయ్య గౌడ్జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మై సాయిని మహేష్, మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, నాయకులు బబ్బూరి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, గుండా శంకర్, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, మాధవరెడ్డి, రవి, రాజు, కరుణాకర్, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక''లో భాగంగా భరోసా సెంటర్ చైతన్యం



**సంగారెడ్డి జిలా మీడియా టుడే ఏప్రిల్ 30:**

"ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణలో భాగంగా సంగారెడ్డి భరోసా సెంటర్ ఆధ్వర్యంలో బాలల రక్షణ, యువత అభివృద్ధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా కోర్టు సంగారెడ్డి, సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామం, సిర్గాపూర్ గ్రామాలలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి మాట్లాడుతూ... సమాజంలో లింగ సమానత్వం పాటిస్తూ ఆడ, మగ తేడా లేకుండా అందరినీ సమానంగా చూడాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ, బాలలపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించి నిందితులకు కఠిన శిక్షలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. బాధితులు మౌనం వీడి నిర్భయంగా ముందుకు వస్తేనే న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నెంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా భరోసా సెంటర్ నెంబర్ 8712656773ను ఫోన్‌లో సేవ్ చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో డి.ఎల్.ఎస్.ఎ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సిఐ వెంకట్ రెడ్డి, ఎస్ఐలు, భరోసా సిబ్బంది, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై జిల్లా పోలీస్ లా అవగాహన

**అంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ చైతన్యం**

**- మహిళా, బాలల రక్షణపై దృష్టి**




**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే,ఏప్రిల్ 30:**

"ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, మహిళా మరియు బాలల రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు అంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామం, సంగారెడ్డి మండలం మామిడిపల్లి, పుల్కల్ గ్రామాలలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ ఎస్ఐలు లాల్ అహ్మద్, మాణిక్ రెడ్డి మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణా, కార్మికుల అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, ఈవ్ టీజింగ్, అవయవాల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక దాడులు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా సైబర్ స్టాకింగ్, సైబర్ బులీయింగ్, సైబర్ మోసాల నుంచి ఎలా జాగ్రత్తపడాలో వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ ఎమర్జెన్సీ నంబర్లు 100, 112, మహిళల హెల్ప్‌లైన్ 1091 / 181 / 1098, చైల్డ్ హెల్ప్‌లైన్, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ ఎస్ఐ ఎం.డి లాల్ అహ్మద్, మాణిక్ రెడ్డి, పోలీసు సిబ్బంది, గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాప్యాన్ని ఉపేక్షించం

**ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచండి -అధికారులకు మంత్రి పొంగులేటి స్పష్టీకరణ**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 30 :**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కింద చేపట్టే గృహ నిర్మాణాలతోపాటు 'భూ భారతి' సమస్యల పరిష్కరించేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక సమీక్షలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే గురువారం రాష్ట్ర రాజధానిలో హిమయత్ నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయించాలని, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలేవైనా ఉంటే సత్వరం పరిష్కరించాలన్నారు. అలాగే భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారాలకు పాటుపడాలన్నారు. ప్రజాప్రతినిధుల వద్దకు లేదా అధికారుల వద్దకు వచ్చే ఈ శాఖలకు సంబంధించిన సమస్యలు సత్వరం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక నుంచి సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని ఉపేక్షించబోమని పొంగులేటి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పథకాలతోపాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఎల్ .రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాకూర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఆయా జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి లాప్‌టాప్ పంపిణీ

**- మానవత్వాన్ని చాటుకున్న సర్పంచ్ శ్రీలత, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు**

**ములుగు జిల్లా ఏప్రిల్ 30,మీడియా టుడే.**

పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఏటూరు నాగారం మండలం 5వ వార్డుకు చెందిన జాడి రాజు కుమార్తె జాడి రాధిక, ప్రతిభావంతమైన విద్యార్థి అయినప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా లాప్‌టాప్ కొనుగోలు చేయలేకపోతున్న విషయం వారి దృష్టికి వచ్చింది. ఆధునిక విద్యలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని గుర్తించిన శ్రీలత, లక్ష్మణ్ బాబు తక్షణమే స్పందించి తమ స్వంత ఖర్చులతో విద్యార్థికి నూతన లాప్‌టాప్‌ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీ పడాలని, ఆ దిశగా తమ సహాయం కొనసాగుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానాలు అధిరోహించి తమ కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.లాప్‌టాప్ అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థి రాధిక మరియు ఆమె




కుటుంబ సభ్యులు, తమ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని విలువైన బహుమతిని అందజేసిన సర్పంచ్ శ్రీలత గారు, లక్ష్మణ్ బాబు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, కాకులమర్రి అరుణమ్మ, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, వార్డు సభ్యుడు కొండాయి చిన్ని, రెడ్డి ప్రమీల, దేపాక శ్రీరామ్, జాడి హరిబాబు, బాసాని శేఖర్ తదితర స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# పేదోడి సొంతింటి కల రామ్మోహన్ అన్నతోనే సాధ్యం



**మహబూబ్‌నగర్, ఏప్రిల్30(మీడియా టుడే):-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక్కటి. ఇది పేదవారికి సొంత ఇంటి కలను సహకారం చేసే లక్ష్యంతో రూపొందించడం జరిగింది. ఈ పతాకం ద్వారా రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణం నిర్మించు కోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. పరిగి నియోజకవర్గంలోని గండీడ్ మండలానికి మొదటి విడతగా 390 ఇండ్లు మంజూరు కాగా. అందులో పూర్తి చేసుకున్నవి 88. వివిధ దశలలో 302 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి. సొంతంగా స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించి. స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలంతోపాటు నిర్మాణంకు నిధులు సమకూర్చడానికి ఎంతగానో ప్రభుత్వం కృషి చేస్తుంది. పేదల అభివృద్ధిదే లక్ష్యంగా ముందుకు నడిపిస్తున్నారు. పర్గి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి దశలో ముందుకు సాగుతుందని చెప్పుకోవచ్చు. రెండవ విడతగా మరిన్ని కొన్ని ఇండ్లు రాబోతున్నాయి. కొంతమంది ప్రజలకు సొంతింటి కల నెరవేచ్చడం కొసం. ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ పరిగి నియోజకవర్గం అభివృద్ధి సాగుతుందని చెప్పుకోవచ్చు. అదేవిధంగా దశలవారీగా మంజూరు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రజల సహకరించి అపోహాలను నమ్మకుండా సహకరించవలసిందిగా ప్రజలను వారు కోరారు.

# పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు దృష్టి సారించాలి

**విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా**







**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్30 ( మీడియా టుడే )**

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలనీ రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. గురువారం హైదరాబాదు నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, అకాడమిక్ ప్యానెల్ విజిత్, ప్రి ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన వసతుల కల్పన అధార్/అపార్ యూ డ్రెయిన్ పురోగతి బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణ పురోగతి కస్తూరిబా గాంధి, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు ఎస్ ఎస్ సి,ఇంటర్ తప్పిన విద్యార్థులకు కోచింగ్, ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలు నిర్వహణ పై విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత కలెక్టరేట్ భవనంలోని విడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్,కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మట్ తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ డబ్ల్యు ఐ డి సి ఇనిజినిరింగ్ అద్వర్యంలో పాఠశాలలో చేపడ్తున్న మౌలిక వసతుల పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 88 ప్రి ప్రైమరీ పాఠశాలలా ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రి ప్రైమరి పాఠశాలలోఅవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కస్తూరిబా గాంధి విద్యాలయాలు,ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీకి సన్నద్ధం కొరకు కోచింగ్ ఏర్పాటు చేయాలన్నారు.ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలను మే 11 నుండి పకడ్బందిగా నిర్వహిస్తామని తెలిపారు.వారోత్సవాలలో భాగంగా పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక వసతుల పనులు చేపడ్తమాన్నారు. విద్యార్థులకు కోచింగ్ ఏర్పాటు చేయడం సర్పంచ్, కౌన్సిలర్లతో వర్క్ షాప్ నిర్వహించడం జయ శంకర్ బడి బాట కార్యక్రమాలను పకడ్బందిగా చేపడ్తమన్నార. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

# మే 10 వరకు స్వీయ గణన చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్30 (మీడియా టుడే)**

జనాభా గణన 2027 లో భాగంగా మొదటి విడత కార్యక్రమములో భాగంగా మే 10 వరకు తమ ఇంటి వివరాలను స్వీయ గణన ద్వారా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ హరిత అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో స్వీయ గణన , ఉపాది హామీ పథకం నఖిలి విత్తనాలు, మందులు,ఇందన కొరత, యాసంగి వరి ధాన్యము కొనుగోలు పై పత్రిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం.డెవిడ్ కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా, ఆసిఫాబాద్ ఏర డి ఓ లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జనగణన -- మన అభివృద్ధి లో భాగంగా కేంద్రశీ చేపడ్తున్న జనాభా గణన-2027 భాగంగా మొదటి విడత లో మే 11 నుండి జూన్ 9 వరకు ఇళ్ళ గణన చేపడుతున్నందున ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటింటికి సందర్శించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తారని కలెక్టర్ అన్నారు. ఈ కార్య క్రమములో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన ద్వారా తమ ఇంటి వివరాలు, 33 అంశాల వివరాలను ఆల్ లైన్ లో నమోదు చేసుకోవచ్చన్నారు. తరువాత ఎన్యుమరేతారు ఇంటిని సందర్శించినపుడు నమోదు చేసిన వివరాలను పరిశీలిస్తారని స్వీయ గణనను సులభంగా నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాలో 994 మంది ఎయుమ రేటర్లు 174 మంది సూపర్ వైజర్లు , 1689 హౌస్ లిస్టింగ్ బ్లాక్ లుగా గుర్తించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పతాకంలో పని ప్రదేశాలలో కూలీలకు నీడ,త్రాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కూలీలు ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటల వరకు పనిని పూర్తి చేసుకోవాలన్నారు. ఎండ తీవ్రత నుండి రక్షిశీచుకోవలన్నారు. జిల్లాలో పెట్రోల్, డిజిల్ కొరత లేదన్నారు. డిమాండ్ కు తగ్గట్టు సప్లయ్ ఉందన్నారు. అవసరమైన పుకార్లను నమ్మవద్దన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా రైతులు జాగ్రత్తగా వుండాలన్నారు. నఖిలి పత్తి విత్తనాలు , మందులు కొనుగోలు చేయకూడదన్నారు. అనుమతి లేని విత్తానాలు, మందులు కొనుగోలు చేసిన, విక్రయించిన వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విత్తానాలు మందులు కొనుగోలు చేసేటప్పుడు ఆన్ లైన్ రశీదులు తీసుకోవాలన్నారు. ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు అవసరమైన మందులు కొనుగోలు ఒత్తిడి చేయకూడదన్నారు. యాసంగి వరి ధాన్యము కొనుగోలు పై పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి కొనుగోలు కేంద్రంలో త్రాగు నీరు, నీడా , వెలుతురూ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎ గ్రేడ్ ధాన్యానికి 3389 సాదారణ రకం ధాన్యానికి 2369 మద్దతు ధర వుందని, సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500రూపాయల బోనస్ వుందని కొనుగోలు , రైస్ మిల్లులకు తరలింపు పూర్తిగా డిజిటల్ యాప్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.స్వీయ గణన ఇళ్ళ గణన కార్యక్రమము విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కారు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవా రెడ్డి , వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి సంపత్ కుమార్, సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రత మరియు డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం అందరూ సహకరించాలి

### -జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం

**రాజన్న సిరిసిల్లా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 30 :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత మరియు డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలలో భాగంగా ఈరోజు కొదురుపాక గ్రామంలో అవగాహన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రోజు జరిగిన శిబిరంలో తల్లిదండ్రులను కోల్పోయిన వారు, నిర్లక్ష్యానికి గురైన పిల్లలు, తల్లిదండ్రుల నుంచి సపోర్టు లేనటువంటి పిల్లల గురించి వివరాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో వివరాలు సేకరించగా మొత్తం 302 మంది పిల్లలు ఈ కోవకు చెందిన వారిని గుర్తించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా వీరందరికీ ప్రభుత్వ పక్షాన విద్య, వైద్యం, వసతి విషయంలో సౌకర్యాలు అందించడానికి మిషన్ వాత్సల్య విభాగం కృషి చేస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఈ లక్ష్మీరాజం తెలియజేశారు. ఈ విభాగానికి చెందిన పిల్లలందరికీ అన్ని రకాలైన సర్టిఫికెట్లు ఇవ్వడానికి జనన ధ్రువీకరణ పత్రము, తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రాలు, కులము, ఆదాయము బ్యాంక్ అకౌంట్ ఆధార్ లాంటి పత్రాలను అందించడానికి గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమ అగ్రవాల్ ఐఏఎస్ ఏర్పాట్లు చేస్తున్నారని ఈ సందర్భంగా సూచించారు. అలాగే పిల్లలకు దత్తత తీసుకునే విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. అక్రమంగా పిల్లలను కొనుగోలు చేసిన అమ్మకం చేసిన చట్టరీత్యా జైలు శిక్ష జరిమానా తప్పవని హెచ్చరించడం జరిగింది.అలాగే పిల్లలను పెంచడానికి ఏవైనా సంస్థలు ముందుకు వస్తే వారి వివరాలు ప్రభుత్వానికి పంపి ఆన్లైన్లో నమోదు కోసం సహాయం అందిస్తామని




తెలియజేశారు. ఎవరు వద్దనైనా నిధుల లభ్యత ఉండి తాత్కాలిక పద్ధతిలో ఫోస్టర్ కేర్ పద్ధతిలో పిల్లలను పెంచాలనుకున్నవారు , సంస్థలకు విరాళాలు ఇవ్వాలనుకునేవారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ సుచరిత, జిల్లా విమెన్ హబ్ కోఆర్డినేటర్ రోజా, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కవిత, లీగల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ అంజయ్య, సర్పంచ్ కత్తెరపాక మంజుల, ఎంపీడీవో జయశీల తాహసిల్దార్ షరీఫ్ , మండల విద్యాధికారి, వైద్యాధికారి మొదలగు వారు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా యస్.పి. పరితోష్ పంకాజ్ ఐపియస్


**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే,ఏప్రిల్ 30**

జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు: జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్.శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మే 1వ తేదీ నుండి 31 వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూ దదని హెచ్చరించారు.ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ గారు సూచించారు. అనుమతి లేకుండా పై



చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతగా వ్యవహారించాలి




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్30 ( మీడియా టుడే)**

ట్రాఫిక్ నిబంధనల పట్ల వాహనదారులు బాధ్యతగా వ్యవహారించాలని జిల్లా రవాణా శాఖ అధికారి రామచందర్ పేర్కొన్నారు. రవాణా శాఖ వారోత్సవాల్లో భాగంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యత కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో రవాణా శాఖ అధికారులు ప్రత్యేక అవగాహన ర్యాలీలు, సమావేశాలు, డ్రైవర్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులు, యువతలో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, వాహనాల్లో నిషేధిత మందులు, గంజాయి తదితర వాటిని తీసుకెళ్ళొద్దని పేర్కొన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉదయ్ బాబు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని వాహనదారులతో డిటిఓ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రవాణా శాఖ అధికారులు, సిబ్బందికి వాసవి క్లబ్ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ మోహన్, ఏఎంవిఐ రాజమల్లు, క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్రీధర్, సిబ్బంది వినయ్, రజిత పాల్గొన్నారు.

# హిందూ సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో అంబలి వితరణ కార్యక్రమం

### -పాల్గొన్న మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 30 :**

గురువారం నగరంలోని 49 వ డివిజన్ భాగ్యనగర్ కాలనీలో హిందూ సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో గాండ్ల మహదేవ్ పుట్టినరోజు సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో అంబలి వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో వేడిమిని తట్టుకోవాలంటే అంబలి , మజ్జిగ , పండ్ల రసాలు తీసుకోవాలని సూచించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, బండ రమణారెడ్డి, బోయిన్పల్లి ప్రవీణ్ రావు, గాజా రమా శివరాం, కర్రే పద్మ అనిల్. సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు భూమ రావు, ఈగం రవికుమార్, నారోతం రెడ్డి, లంబ సుధాకర్ రెడ్డి, నలమాచూ సంతోష్, రాజు, ముదుగంటి ప్రవీణ్, ఎన్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు శుభాకాంక్షలు సర్పంచ్ కటికం వేణు




**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 30:**

మండల పరిధిలోనిపొనుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 2025-26 ఎస్ఎస్సి ఫలితాల్లో100 శాతం,ఉతీర్నాత సాదించి, 525/600 మార్కులతో తరగతి మొదటి ర్యాంక్ సాదించిన కుర్రి షారోన్గ్రేస్ ను,509/600 మార్కోలు రెండవ ర్యాంక్ సాధిశీచిన పాస్పులేటి సాత్విక సిరి ని,482/600మార్కోలు మూడవ ర్యాంక్ సాదించిన నందిపాటి ప్రజ్వల్తేజను పొనుగోడు సర్పంచ్ కటకం వేణు, అభినందించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యనుపెంచుకోవాలనిసూచిశీచారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారి విద్యార్థులనుఅభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కట్ట శ్రీను , మైనశీ ప్రభాకర్ , నిమ్మల శ్రీనివాస్ ,పంతంగి శ్రీనివాస్ ,మన్నెంమణికుమారి ,దొంతగాని నగేష్ గారు,ముత్తినేని కోటేశ్వర రావు ,కుంటిగోర్ల రాంప్రసాద్ కొండ జ్యోత్ ,పి..కోటేశ్వరరావు, పాఠశాలసిబంధి,మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# పట్టణ పారిశుద్ధ్యంలో ప్రజలు భాగస్వాములు కావాలి

**ప్రజల సహకారం తో కాలుష్య రహిత కోదాడ గా తీర్చిదిద్దుతా**

**తడి చెత్త పొడి చెత్త లను వేరు చేసి ఇవ్వాలి**

**పట్టణ పారిశుద్ధ్య నికే తొలి ప్రాధాన్యత**

**కోదాడ ఏప్రిల్ 30 (మీడియా టుడే)-:**



మున్సిపల్ పరిధిలోని 3,4 వార్డుల్లో ప్రజా పాలన ప్రగతి..ప్రణాళిక వార్డు సభలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.. కోదాడ పట్టణ పారిశుద్ధ్యంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం కోదాడ మున్సిపల్ పరిధిలోని మూడు , ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన వార్డు సభల్లో ఆమె పాల్గొని మాట్లాడారునాలుగు వార్డుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజల సహకారం తో కాలుష్య రహిత కోదాడ గా తీర్చిదిద్దు తామ్ అన్నారు.పట్టణ పారిశుద్ధ్య నికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పద్మావతి సహా కారం తో పారి శుద్ధ్యం పనులకు నిధులు మంజూరు చేస్తా మన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో మునిసిపల్ అన్ని శాఖలు సమన్వయం తో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలన్నారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లీశ్వరి,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,మూడో వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి, 4వ వార్డు కౌన్సిలర్ సుల్తానీ సుజాత రాంబాబు, హాస్టల్ వార్డెన్ రుక్మిణి, వార్డు ప్రజలు, సిబ్బంది ఉన్నారు.

# శీతల తండాలో నాభిశిల బొడ్రాయి ప్రతిష్ట



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 30:**

మండల పరిధిలోని శీతల తండ గ్రామంలో నాభిశీల బొడ్రాయి ప్రతిష్ట లో గ్రామ సర్పంచ్ గుగులోతు లక్పతి నాయక్ పూజలో పాల్గొన్నారు గరిడేపల్లి ఎస్సై నరేష్ ఉపసర్పంచి శౌరి నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు నాగరాజు నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్ నాయకె నాలుగో వార్డు కృష్ణ నాయక్ రెండో వార్డు హుస్సేన్ నాయక్ మిట్ట నాయక్ తెలంగాణ గిరిజన శక్తి హుజూర్నగర్ అధ్యక్షులు అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు


Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## తెలంగాణ రాష్ట్రం నుండి సెల్ఫ్ ఎనమరేషన్‌కి సంబంధించిన స్టేట్ టీం




**మీడియా టుడే సిబ్బంది విలేఖరి, నాగర్ కర్నూలు జిల్లా.**
తెలంగాణ రాష్ట్రం నుండి సెల్ఫ్ ఎనమరేషన్ కి సంబంధించిన స్టేట్ టీం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీస్ కి సెల్ఫ్ ఎనిమరేషన్ డిసిఒ ఎగ్జిక్యూటివ్ రిషిత్ రెడ్డి ఎన్ఐసి కోఆర్డినేటర్ హర్షద్ గారు శ్రావణ్ వచ్చి నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీకి రాజూాఖీ జుచీఖవీఖ=ూా×ూాచీ ని చేయించి ఎలా చేయాలి అని దానిమీద అవగాహన కల్పించడం జరిగింది ఇందులో భాగంగా I HAVE DONE MY SELF ENUMURATION అనే పోస్టర్ని జిల్లా అడిషనల్ ఎస్పీ గారి సమక్షంలో విడుదల చేయడం జరిగింది .

## ఘనంగా ప్రముఖ వ్యాపారవేత్త నివాసంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



**ఉప్పల్, ఏప్రిల్ 30 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రముఖ వ్యాపారవేత్త సింగరి కొండ నరసింహగుప్త నివాసంలో నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి పారవశ్యంతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సింగిరికొండ శ్రీనివాస్, సింగిరికొండ రమేష్, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలి

### డిప్యూటీ కమిషనర్ కు ముప్పు శ్రీనివాసరెడ్డి వినతి పత్రం



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: నాగారం : ఏప్రిల్ 30**
నాగారం డివిజన్ లో అన్ ప్రోగ్రెస్లో ఉన్న రూ. 25 కోట్ల పెండింగ్ లో ఉన్న పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో పెండింగ్ లో అనేక పనులు ఉన్నాయని తక్షణమే వాటిని పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన కోరారు. మరో నెల రోజులు దాటితే వర్షాకాలం ప్రారంభమవుతున్నందున పనులు సాగవని ఆమె దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, సుమిత్ర సురేష్, మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, నాగారం 16వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజేటి వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.


## కూలీల సంఖ్యను పెంచాలి

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 30:**



ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని జగిత్యాల డిఆర్డీవో రఘువరణ్ అన్నారు. రాయికల్ మండలం రాజనగర్ గ్రామంలో ఖండిత కంధకాల పనులు, గ్రామ వన నర్సరీ, గ్రామైఖ్య సంఘం భవన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం కూలీలు పనులు చేసి ప్రభుత్వం ఇస్తున్న వేతనం పొందాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 6 గంటల వరకు పనుల్లోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి, సర్పంచ్ భారతపు రాజేష్, ఏపీవో దివ్య, టెక్నికల్ అసిస్టెంట్లు విజయ్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచలం, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డీ పూర్తి చేసిన విద్యార్థి ఉద్యమ నాయకుడు క్రాంతి రాజుకు ఘన సన్మానం



**ఉప్పల్, ఏప్రిల్ 30 (మీడియా టుడే ప్రతినిధి):**
విద్యార్థి ఉద్యమ నాయకుడు, ఏఐఎస్ఎఫ్ మాజీ అధ్యక్షుడు క్రాంతి రాజు హిందీ విభాగంలో పిహెచ్‌డీ పూర్తి చేసుకున్న సందర్భంగా ఓస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాశం యాదగిరి, ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ, క్రాంతి రాజు సాధించిన ఈ విజయం అతని గ్రామానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి గొప్ప స్థానాన్ని అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, వందేళ్ల చరిత్ర కలిగిన ఓస్మానియా యూనివర్సిటీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్కు డాక్టరేట్ ప్రదానం చేసిన స్ఫూర్తితోనే తాము కూడా ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యాభ్యాసం కొనసాగిస్తున్నామని తెలిపారు. క్రాంతి రాజు తన విద్యతో పాటు సామాజిక సేవలోనూ ముందుండి పనిచేశారని కొనియాడారు. తన ప్రసంగంలో క్రాంతి రాజు మాట్లాడుతూ, నమ్ముకున్న విలువలకు కట్టుబడి ఉండటం ఎంతో ముఖ్యమని, భవిష్యత్తులో కూడా సమాజంలో ఉన్న దోపిడీ, పీడన, హింసకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ సామాజిక సమానత్వం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు ఉప్పల ఉదయ్ కుమార్, విద్యార్థి నాయకులు శ్రీకాంత్, లింగం రాజు, రాజేష్, చీరాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు స్వంత వైద్యంతో పెంపకం దారులకు ఆర్థిక, ప్రాణ నష్టం

**- డా పి పెంటయ్య అసిస్టెంట్ డైరెక్టర్**


**కోదాడ ఏప్రిల్ 30 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో మునగాల నుండి తెచ్చిన చనిపోయిన గొర్రెలకు పోస్ట్ మార్టమ్ నిర్వహించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి పెంటయ్య. అనంతరం గొర్రెలు మేకల పెంపకందారులను ఉద్దేశించి మాట్లాడుతూ, పోస్ట్ మార్టమ్ చేసిన గొర్రెలకు 20 రోజుల క్రితమే రైతు స్వంతంగా ఒక నట్టల మందు త్రాగించారు. కానీ చనిపోయాక ఇప్పుడు పరీక్షిస్తే పొట్టలో రక్తం పీల్చే జనగ పురుగులు ఉన్నాయి. అదే మందు త్రాగించడానికి ముందు దగ్గరలోని పశువైద్యశాలలో పేడ పరీక్ష చేయించి మందులు వాడితే గొర్రెల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లేది కాదు. అలాగే చాలా మంది జీవాల పెంపకం దారులు ముఖ్యంగా పోతుపిల్లలు పెంచేవారు అవి త్వరగా బరువు పెరగాలని నూకలు సజ్జలు జొన్నలు , బియ్యం పెడుతున్నారు. ఇది ఎంతమాత్రం ఆరోగ్యకరం కాదు. అలా తిన్న జీవాలు పొట్ట ఉబ్బి చనిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయని, గొర్రెలకు అదనంగా దాణా ఇవ్వొచ్చు కానీ మనుష్యులకు జీర్ణమయ్యే గింజలు జీవాలకు వాడటం అత్యంత ప్రమాదం అని సూచించారు. మరో ముఖ్యమైన జాగ్రత్త చెబుతూ



జనగలు నత్తలు గల జీవాలు మేపిన ప్రాంతాల్లో ఆరోగ్యమైన జీవాలు మేపితే అవి కూడా నట్టల బారిన పడతాయని, పెంపకందారులు మందలను దూరం దూరంగా మేపుకోవాలని సూచించారు పోస్ట్ మార్టమ్ లో సిబ్బంది రాజు, చంద్రకళ, కర్ణ సాగర్ పాల్గొన్నారు

## ఘనంగా బీరప్పగడ్డ డివిజన్‌లో తేనె లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**- ఇర్షాద్ ఖాన్ హాజరు, సామరస్యానికి పిలుపు**



**ఉప్పల్, ఏప్రిల్ 30 (మీడియా టుడే ప్రతినిధి):**
బీరప్పగడ్డ డివిజన్‌లోని శ్రీ శ్రీ శ్రీ తేనె లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో గురువారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, "మన దేశం వివిధ మతాలు, సంస్కృతులు కలిసిన గొప్ప దేశం. హిందూ-ముస్లిం ఐక్యత మన సమాజానికి బలం. పరస్పర గౌరవం, ప్రేమ, సౌభ్రాతృత్వం ఉండాలి. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనందరినీ ఒక్కటిగా నిలబెట్టే వేదికలు. బీరప్పగడ్డ ప్రజలందరూ ఆరోగ్యం, ఐశ్వర్యంతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. అలాగే అన్ని మతాల మధ్య సామరస్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అభివృద్ధి మరియు శాంతి కోసం సమాజం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు రఘుపతి రెడ్డి, సామల నాగరాజు, రాచకొండ శివ, పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, రాజశేఖర్, ఆనంద్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విషవాయువులు వెగజల్లుతున్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్

**దమ్మాయిగూడ పరిసర ప్రాంతాలకు భారీ ప్రమాదం**

**జేఏసీ నాయకుల రిలే నిరాహార దీక్షలు - సంఘీభావం ప్రకటించిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి..**

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: దమ్మాయిగూడ : ఏప్రిల్ 30**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని జవహర్ నగర్ లో ఉన్న డంప్ యార్డ్ వల్ల దమ్మాయిగూడకు భారీ ప్రమాదం ముంచుకొస్తుందని జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా దమ్మైగూడ చౌరస్తా వద్ద జేఏసీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గురువారం దీక్షా శిబిరానికి వచ్చి జేఏసీ నాయకులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జవహర్ నగర్ ప్రాంతంలో 350 ఎకరాలను కేటాయించి గత 20 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ డంప్ యార్డ్ వల్ల జవహర్ నగర్ తో పాటు దమ్మాయిగూడ, నాగారం, రాంపల్లి పరిసర



ప్రాంతాలు సర్వ నాశనం అవుతున్నాయని ముఖ్యంగా ఈ ప్రాంతాలకు భారీ ప్రమాదం ముంచుకొస్తుందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా కొనసాగిన సమయంలో డంప్ యార్డు నుండి దుర్వాసన రాకుండా, మురికి నీరు పారకుండా రూ. 150 కోట్ల వ్యయంతో క్యాపింగ్ తో పాటు రూ. 500 కోట్లతో పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి ఏర్పాటు చేశామన్నారు. సిటీ నుండి వచ్చే చెత్తను పలు దిక్కుల పంపించడానికి, ఈ ప్రాంతాలకు ప్రమాదం ముంచుకు రాకుండా ఉండడానికి నాలుగు ప్రాంతాలలో డంపింగ్ యార్డ్ లను ఏర్పాటు చేయడానికి తగిన స్థలాలను కూడా గుర్తించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాటన్నిటిని తుంగలో తొక్కి ఈ ప్రాంతాల ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. ఈ ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తాము కోర్టును ఆశ్రయించామన్నారు. కోర్టులు సైతం ప్రభుత్వానికి వ్యతిరేకంగా మండిపడిందని గుర్తు చేశారు. డంపింగ్ యార్డ్ యాజమాన్యం కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ నిబంధనలను పక్కనపెట్టి పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబును కలిసి డంపింగ్ యార్డ్ వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లి సమస్యలు తొలగించే ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా, ఈ ప్రాంతాలు కనుమరుగు కాకుండా, ప్రజల ప్రాణాలకు హాని కలగకుండా మా ఆందోళనలు, పోరాటాలు ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఈ డంపు యార్డు నుండి వదులుతున్న దుర్వాసనతో తమ ప్రాంతాల ప్రజలు పలు రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డంప్ యార్డ్ ను తొలగించే వరకు మా ఉద్యమం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షలో మాజీ ఛైర్పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు రామారం శ్రీహరి గౌడ్, వసుపతి రమేష్ గౌడ్, మంగళపురి వెంకటేష్, సాయినాధ్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైన్స్ నిర్వహణలో డూప్లికేట్ చలానా

**అధికారుల మౌనం - సామాన్యుడికి శాపం - డూప్లికేట్ చలానాలతో వైన్స్ దందా ఎక్సైజ్ శాఖ నిద్రమత్తు**

**సంబంధిత అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందాయని గుసగుసలు.**

**ఒరిజినల్ చలానాలు మా దగ్గర ఉన్నాయని సంబంధిత అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోలేదు.**

**డూప్లికేట్ చాలానాతో నిర్వహిస్తున్న వైన్స్ పై తగు చర్యలు తీసుకోవాలి.**




**కోదాడ, ఏప్రిల్ 30 (మీడియా టుడే)-:**
డూప్లికేట్ చలానాలతో వైన్ షాప్ నిర్వహణ. అసలైన ఒరిజినల్ చలానా పత్రాలతో గురువారం వైన్ షాప్ ముందు పురుగుల మందు డబ్బాతో నాకు తగు న్యాయం చేయాలంటూ శాఖమూరి కేశవరావు, తండ్రి వెంకయ్య, మిర్యాల నాగేశ్వరరావు, తండ్రి నరసింహారావు కోదాడ 27-01-2024 న నల్లగొండ అనిత, భర్త లింగయ్య, నివాసం మాధవరం గ్రామం మునగాల మండలం సూర్యాపేట వారి నుండి వారి పేరుతో 001/2016-2017/బి1 ఓల్డ్ శ్రీ చెన్నకేశవ బార్ రెస్టారెంట్ గల దానిని 85,00,000/- లక్షలకు ఎక్సైజ్ సీఐ సమక్షంలో రేటు మాట్లాడుకొని అగ్రిమెంటు వ్రాసుకోవడం జరిగిందని. తేది 07-03-2024 నాటికి ప్రభుత్వానికి లైసెన్సు నిమిత్తం చెల్లించవలసిన బకాయి 68,15,519/- రూ.లు చెల్లించమని నోటీసు పంపించినారు. దానిలో నుండి నల్లగొండ అనిత, భర్త లింగయ్య సమక్షంలో 42,00,000/-లక్షల రూ.లు ఎస్బిఐ చలానాల ద్వారా చెల్లించడం జరిగిందని. డబ్బు చెల్లించిన పిదప లైసెన్స్ మా పేరు మీదకు మార్చు మిగతా డబ్బులు ఇస్తామని నల్లగొండ అనిత కు చెబుతుంటే ఆమె రావడం లేదని. ఆన్లైన్ సిస్టమ్ రాకముందు ఎక్సైజ్ శాఖ, ఎస్.హెచ్.ఓ. కోదాడ వారి ద్వారా ఇచ్చినటువంటి ఒరిజినల్ చలాన్లు మా దగ్గర ఉన్నవి. అట్టి ఒరిజినల్ చలాన్లు మా వద్ద ఉండగానే వేరే వారి పేరుతో సాయి స్వాగత్ బార్ రెస్టారెంట్ పేరున బార్ ఓపెన్ చేసినారు. ఒరిజినల్ చలాన్లు లేకుండానే బార్ పర్మిషన్ ఎలా ఇచ్చారని ఎక్సైజ్ కమిషనర్ కి వినతి పత్రం అందించడం జరిగిందని. అయినా కూడా ఎక్ఛ్సేంజ్ వారు అవతల వారి ఇచ్చిన ముడుపులకు ఆశపడి వారు అవతల వ్యక్తి పేరు మీద మార్చి బార్ ఓపెన్ చేయడం జరిగిందని. గురువారం బాధితులు బారు ముందు కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం పురుగుల మందు తెచ్చుకుని తాగాలని ప్రయత్నించగా పక్కన ఉన్నవారు ఆ మందును లాక్కుని బాధితులకు ఆగపడకుండా చేశారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్లి సంబంధిత వ్యక్తిపై పిటిషన్ ఇవ్వడం జరిగింది. సంబంధిత అధికారులు తగు న్యాయం చేయాలని కోరారు.

# పెట్రోల్- డీజిల్ సరఫరాపై ఆందోళన వద్దు

**జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**

**బంకుల వద్ద బారులు తీరొద్దు... సరిపడా నిల్వలు ఉన్నాయని హామీ**




**మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 30):**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా సమృద్ధిగా ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. గురువారం శామీర్‌పేట్ మండలంలోని తూంకుంటలోని పెట్రోల్ బంకును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులలో సరిపడా డీజిల్, పెట్రోలు నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఆయిల్ డిపోల నుంచి సరఫరా కూడా నిరంతరం కొనసాగుతోందని, సోషల్ మీడియాలో వచ్చే వార్తలతో భయాందోళనలకు గురికాకూడదని సూచించారు. పెట్రోల్ బంకుల వద్ద అనవసరంగా బారులు తీరవద్దని, అవసరమైన మేరకే ఇంధనం కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించారు. జిల్లాలో ఒక్క బంకు కూడా డ్రై కాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే బంకు యజమానులు ముందుగానే ఆయిల్ కంపెనీలకు ఇండెంట్ పెట్టి ఇంధనం సరఫరా నిరంతరం కొనసాగించేలా చూడాలని సూచించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన ఆసిఫాబాద్ ఆణిముత్యాలు

**విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి**



ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాలలో జిల్లా వ్యాప్తంగా అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ చదువుకొని, బీసీ వెల్ఫేర్ నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థనలను సాధించిన ముగ్గురు విద్యార్థులను, అలాగే ట్రైబల్ వెల్ఫేర్ నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థనలను సాధించిన ముగ్గురు విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల కష్టాన్ని అభినందిస్తూ, వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, డి టి డి ఓ రమాదేవి, శకుంతల, ఉద్ధవ్, చిరంజీవి, శ్రీనివాస్,బోగే మధుకర్, కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న,కుర్సెంగ బాలకృష్ణ,సలాంబిన్ అహ్మద్,తదితరులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# పోచమ్మ తల్లికి బోనాలు

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 30:**
రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో గురువారం నల్ల పోచమ్మ తల్లికి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలంతా ఇంటికో బోనం వండుకొని నెత్తిపై పెట్టుకుని డప్పు చప్పుళ్లు... పోతురాజుల విన్యాసాల



మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నాడు. ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పైడిమడుగు గ్రామ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణకు ఏర్పాట్లు



**కోరుట్ల (పైడిమడుగు) మీడియా టుడే:ఏప్రిల్ 30:**
ముంబైలో స్థిరపడిన మన గ్రామ వాస్తవ్యులు, దాత శ్రీ ఆడెపు శివరాములు గారు గ్రామం పట్ల ఉన్న మమకారంతో, గ్రామ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే సంకల్పంతో రెండు కుట్టు మిషన్లను, శిక్షణకు అవసరమైన క్లాత్‌ను గ్రామానికి పంపించడం జరిగింది. కుట్టుపనిలో ఆసక్తి గల, కొత్తగా నేర్చుకోవాలనుకునే మన గ్రామ మహిళలు, యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .బిగ్రామాభివృద్ధిలో తన వంతు సాయం చేస్తూ, దూరంగా ఉన్నా ఊరిని మరువని శ్రీ ఆడెపు శివరాములు గారికి గ్రామ ప్రజలు తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బిఈ కార్యక్రమంలో సర్పంచ్ బడుగు భూమేశ్వర్, ఉపసర్పంచ్ గాంధారి సుజాత శ్రీనివాస్, వార్డు మెంబర్ అకువత్తని నిరంజన్ గార్లతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోవుల సంరక్షణలో ఇబ్బంది పడొద్దు

**- ఎసిపి శ్రీనివాస్ కుమార్ - గోసంరక్షణ సభ్యులతో శాంతి సమావేశం**

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 30 :**
గో సంరక్షణలో గోరక్ష దళ సభ్యులు ఇబ్బందులు పడొద్దని రామచంద్రాపురం ఏ సీ పీ శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ లో గోరక్ష దళ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా గోవులను తరలిస్తే, అలాంటి వారి గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో గోరక్ష సభ్యులు చట్టాన్ని చేతుల్లో తీసుకొని డ్రైవర్ల పై దాడులు చేస్తున్నారని తెలిపారు. అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గోవుల సంరక్షణ కోసం గ్రామస్థాయి లో పశుపోషకులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గోవంశ సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టాలకు అనుగుణంగా గోరక్షణ చేయాలన్నారు. గోరక్షణ చేసే వారికి గుర్తింపు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశం లో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుకుదేవ్ జోషి, పటాన్ చెరు , రామచంద్రాపురం, అమీన్ పూర్ , బొల్లారం, చందానగర్ ఇన్స్పెక్టర్లు వినాయక్ రెడ్డి, జగన్నాథ్, నరేష్, రవీందర్ రెడ్డి, విజయ్, ఎస్ ఐ లు విజయ్ కుమార్, రామాంజనేయులు, గోరక్ష దళ సభ్యులు పాల్గొన్నారు.

# గిడ్ల పరంజ్యోతి మృతి మాల మహానాడు తీరని లోటు

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్ల మల్ల హుస్సేన్**



**నేలకొండపల్లి ఏప్రిల్ 30 మీడియా టుడే**
మాల మహానాడు సీనియర్ నాయకుడు కొత్తగూడెం మాజీ జెడ్పిటిసిమెంబర్గిడ్లపరం జ్యోతిఅకాల మరణం పట్ల మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హుస్సేన్.రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం. హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్.బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమసంఘంజాతీయఅధ్యక్షులింగాల రవికుమార్.ఆచార్య మద్దెల శివకుమార్.మాల మహానాడు నేతలు బిందె రమేషదాసరి శ్రీను.గుమ్మడి కనకరాజు. లు ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరంజ్యోతి తొలి తరం మాల మహానాడు ఉద్యమ నాయకుడిని. స్వర్గీయ పీవీ రావు తో కలిసి పని చేసిన మహానుభావుడని వారు కొనియాడారు. ఆయన మరణం మాల మహానాడు ఉద్యమానికి తీరని లోటుగా వారు అభివర్ణించారు. పరంజ్యోతి మృతికిసంతాపాన్ని తెలియజేశారు వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

# ఆలూరులో దొంగతనాలు

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 30;**
రాయికల్ మండలం ఆలూరులో బుధవారం రాత్రి ఆరు ఇండ్లలో చోరీ జరిగినట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు. నాలుగు ఇండ్లలో మూడున్నర తులాల బంగారం, 18 తులాల వెండి వస్తువులు, కొంత నగదు పోయినట్లు....రెండు ఇండ్లలో ఎలాంటి చోరీ జరగలేదని తెలిపారు. గురువారం రూరల్ సిఐ సుధాకర్, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# చివరి రోజు 525541రుపాయలు వసూలు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 30:**
రాయికల్ మున్సిపల్ లో గురువారం ఇంటి పన్ను 525541రుపాయలు వసూలు అయినట్లు మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఇంటిపన్ను చెల్లింపులో 5శాతం డిస్కౌంట్ కు గురువారం చివరి రోజు కావడంతో పట్టణ వాసుల ఇంటి పన్ను చెల్లించేందుకు పోటీ పడ్డారు. ఎన్నడు లేని విధంగా మున్సిపల్ పరిధిలో ఒక్కరోజులో 525541 రుపాయల ఆస్తి పన్ను వసూలు అయింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ బాపురపు వెంకటి, బిల్ కలెక్టర్లు మందుల ప్రసాద్, మచ్చ సుదర్శన్ దిండుగుల నరేష్, సింగం సతీష్, ఆర్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉపాధ్యాయులకు మొబైల్ ఫోన్ల పంపిణీ




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 30 :**
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 153 మంది. ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందించిన మొబైల్ ఫోన్లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా ప్రతి అంగన్వాడి ఉపాధ్యాయురాలికి మొబైల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయరాం నాయక్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# వరిధాన్యం దిగుమతిలో జాప్యం వద్దు

## మిల్లర్లకు కలెక్టర్ హైమావతి ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి దృశ్యం



హాజరైన అధికారుల దృశ్యం

**సిద్దిపేట ఏప్రిల్ 30**

జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు. మిల్లుల్లో ఉన్న స్థలానికి అనుగుణంగా తగినంత ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సూచించారు. గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లుల ప్రతినిధులు, సివిల్ సప్లై అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారి తనూజ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 12,936 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని 419 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగుతోందని పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం తగ్గి, తాలు తీసిన ధాన్యాన్నే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మిల్లులకు వచ్చిన లారీలను ఆలస్యం లేకుండా దిగుమతి చేసేందుకు అవసరమైనంత మంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. మేలిరకానికి సరిపోని ధాన్యం వచ్చిన పక్షంలో వేరుగా నిల్వ చేసి అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే పరిశీలన చేపడతామని తెలిపారు. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ధాన్యం గ్రేడ్ నిర్వహణను వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షిస్తారని, అధికారులు--మిల్లర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.

# బనానా షేక్ లేదా అరటి పండ్లు..

## రెండింటిలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..?

మన ఆరోగ్యానికి అరటిపండ్లు ఎంతో మేలు చేస్తాయన్న సంగతి మనకు తెలిసిందే. అరటిపండ్లల్లో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు కలుగుతుంది. పేగు ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి సులభంగా జీర్ణమవుతాయి కనుక వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అల్పాహారంగా, చిరుతిండిగా లేదా జిమ్ చేసిన తరువాత వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే కొంత మంది అరటిపండును నేరుగా తినడానికి ఇష్టపడరు. అరటిపండ్లతో బనానా షేక్ వంటి వాటిని తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. అయితే అరటిపండ్లను నేరుగా తినడం మంచిదా.. స్నాక్స్ రూపంలో తీసుకోవడం మంచి దా.. అన్న సందేహాలు కూడా మనలో చాలా మందికి వస్తూ ఉంటాయి.

**మిల్క్ షేక్ వద్దు..**

అరటిపండును ఏ విధంగా తీసుకోవడం మన ఆరోగ్యానికి, జీర్ణవ్యవస్థకు మంచిదో.. నిపుణులు దీని గురించి ఏమం టున్నారో ఇప్పుడు తెలుసు కుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అరటిపండును ఏ రూపంలో తీసుకోవాలో వ్యక్తి శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అరటిపండును నేరుగా తీసుకోవడం మంచిది. జిమ్ కి వెళ్లే వారు, భారీ వ్యాయామాలు చేసే వారికి క్యాలరీలు ఎక్కువగా అవసరమవుతాయి. కనుక వ్యాయామాలు చేసేవారు అరటి పండును మిల్క్ షేక్ రూపంలో తీసుకోవడం మంచిదని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. ఇక ఆయుర్వేదం ప్రకారం అరటిపండును నమలి తినడం మంచిదని వారు చెబుతున్నారు. అరటిపండును నమలడం వల్ల లాలాజలంలో ఉండే సమ్మేళనాలు సక్రియం చేయబడతాయి. దీంతో జీర్ణక్రియ సులభతరం అవుతుంది. అరటిపండును నమలడం వల్ల దానిలో ఉండే మొత్తం పోషకాలు శరీరానికి చక్కగా అందుతాయి. అరటిపండుతో స్మూతీ, షేక్ వంటివి చేసి తీసుకోవడం వల్ల దానిని నమలాల్సిన అవసరం లేదు.

